# సమర్థ సద్గురు

## ఆధ్యాత్మిక మాసపత్రిక

శ్రీకాళీగార్డెన్స్ ఆశ్రమం - 522508, గుంటూరు జిల్లా

ఫోన్ (0863) 2293645, 2293862, 2293206.

web : www.mathaji-babuji.org samardhasadguru@rediffmail.com



సంపాదక వర్గము

డి.జె. బాలకృష్ణ లాల్

మిస్. పి. ఇందిరాదేవి

డా॥ యమ్. స్వర్ణముఖి



సంపుటి 38 సంచిక 1

పేజీలు 44

సెప్టెంబర్ 2018

5సం॥ల చందా రూ. 250

2సం॥ల చందా రూ. 120

సంవత్సర చందా రూ. 60

విడిప్రతి వెల...... రూ. 5

బ్యాంక్ డ్రాఫ్టు Y.S.C.K.P.M చారిటబుల్ ట్రస్ట్, A/C సమర్థ సద్గురు ,పేరుతో డ్రా చేయండి. M.O, బ్యాంక్ డ్రాఫ్టు పంపవలసిన చిరునామా

మేనేజరు

సమర్థ సద్గురు మాగజైన్

శ్రీకాళీగార్డెన్స్ - 522508, నంబూరు

గుంటూరు జిల్లా

printed and published by C.V. Ramana Babu on behalf of YOGINI SRI CHANDRA KALI PRASADA MATHAJI CHARITABLE TRUST and Printed at Samardha Sadguru Publications, D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh and Published at D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh, Editor DUGGIRALA JAGANMOHANA BALA KRISHNA LAL


**ఈ సంచికలో** ............................ ....... **పేజీ**


భద్రవాక్యం ........................................4

శ్రీబాబూజీ ఉవాచ........................................ 6

అమ్మమాట........................................ 9

త్రిపురా రహస్యం ........................................ 11

శ్రీబాబు బృందావన ధామము - శ్రీ స్వామి నారాయణ్ అక్షరధామము ........................15

వార్తా లహరి ...... ...................... ..................19

శ్రీకృష్ణ కర్ణామృతము ........................................22

యోగవాశిష్ఠము ........................................ 23

గురుపూర్ణిమ ........................................25

మనస్సు - బుద్ధి ........................................27

శ్రీకాళీగార్డెన్స్ కార్యక్రమాలు........................29

పరిప్రశ్న ........................................ ..30

చార్‌ధామ్ యాత్ర నుండి నాలుగు పాఠాలు........................33

కైవల్యోపనిషత్ ... ........................................36

సమర్థ సద్గురునాధుని దివ్యచరిత్ర.....39

విష్ణు కథలు ...... ...................... ..................41

# భద్ర వాక్యం

- పరాశర ప్రసాద్

అనేన జ్ఞానమాప్నోతి సంసారార్ణవ నాశనమ్।
తస్మాదేవం విదిత్వైనం కైవల్యం ఫలమశ్నుతే ॥
కైవల్యం ఫలమశ్నుత: ఇతి॥

కైవల్యోపనిషత్తులోని పూర్వాధ్యాయంలో సాధకుడు ఏ రకంగా తన సాధనను కొనసాగించి తనలో బీజరూపంగా వున్న వాసనలన్నిటినీ తొలగించుకుని, బంధ విముక్తుడై, పరమాత్మ తత్త్వాన్ని ఆశ్రయించి, ఎన్నడూ విడిచిపెట్టని స్థితికి చేరుకుని, విముక్తుడు అవటం తెలియ జేయబడినది.

సాధకుడు జాగ్రత్ స్వప్న సుషుప్తి అవస్థల మూడింటిని అనుభవించే విశ్వ, తైజస, ప్రాజ్ఞుల పరమాత్మ తత్త్వాన్ని గ్రహించి, తాను సాక్షిగా అనుభవించే స్థితిని కైవల్యోపనిషత్తు విశదీకరిస్తోంది. అంతేకాదు, ఆత్మవస్తువు ఒక వ్యక్తిలో వుండే ప్రత్యగాత్మ కాదని అందరిలోను ప్రకాశించే సర్వభూతాత్మ అనే విషయాన్ని కూడా ఉపనిషత్తు తెలియజేస్తోంది. సద్గురుమూర్తి నిర్దేశత్వంలో ఆ అనుభూతిని పొందిన సాధకుడు ధన్యుడు! ఆ స్థితిలో సాధకుడు తనలో పూర్తిగా జీవభావాన్ని రహితం చేసుకుని, పరమాత్మను తన బుద్ధికి గోచరమయ్యే విషయముగా మాత్రమే భావన చేస్తున్న స్థితి నుంచి ఆత్మ వస్తువును అతి సన్నిహితమైన, అతి ప్రియమైన అనుభవ యోగ్యమైన శక్తిగా గుర్తించగలిగే స్థితిని తెలియజేయటం ఈ ఉపనిషత్ యొక్క సారాంశము.

సద్గురుమూర్తి తనను ఆశ్రయించిన శిష్యునికి పరమాత్మ తత్త్వాన్ని అనుభవింపజేయటానికి అవాఙ్మానస గోచరమైన, సర్వవ్యాపకమైన పరబ్రహ్మను గూర్చి అన్వేషించడానికి 'తత్త్వమసి' అనే మహావాక్యాన్ని ఉపదేశ వాక్యంగా సూచిస్తారు. సాధకుడు తను అపరోక్షానుభూతిని పొందేవరకు ఆ పరమాత్మ వస్తువు 'తత్' అనే ప్రయోగం ద్వారా తనకి భిన్నంగా అన్వేషణ చేస్తాడు. ఆ తత్త్వానుభూతిని పొందిన తరువాత తనలోని జీవభావం పూర్తిగా నశించి, ఇంతవరకు తన బుద్ధితో తనకు భిన్నంగా భావన చేసిన పరమాత్మ వస్తువును తనలోని ప్రకాశముగా

అంటే 'అది'కి బదులుగా 'ఇది' అనే ప్రయోగము ద్వారా కైవల్యోపనిషత్ తెలియజేసిన విధంగా సాధకుడు పొందిన అనుభూతియే కైవల్యము. అదే ఆత్మానుభూతి. అదే ద్వంద్వాలు లేని స్థూల, సూక్ష్మ, కారణ దేహత్రయ విలక్షణ స్థితి. అదే తురీయావస్థ. ఆ స్థితిలో మాయాకల్పితమైన పరిమితులకు, భ్రమకు స్థానం లేదు.

నిదుర నుంచి మేల్కొన్న వ్యక్తి తాను స్వప్నంలో పొందిన అనుభవాలేవీ అనుభవించడు కదా! అదే విధంగా ఆత్మజ్ఞానం పొందిన సాధకుడు వాసనా బంధాలకు విముక్తుడై పరిపూర్ణతా శిఖరాన్ని అందుకుంటాడు. మనస్సులో వక్రభావాలు, రాగద్వేషాలు, సుఖదుఃఖాది ద్వంద్వాలకు దూరమవుతాడు. అతను పొందే ఆత్మానంద స్థితి కైవల్య పదము. అంటే అది అఖండమైనది, ప్రత్యామ్నాయము లేనిది, ఉన్నది అదొక్కటే! అదే కైవల్య పదము!

---

# గురుకుల స్వాంతత్ర్య దినోత్సవ వేడుకలు

శ్రీబాబూజీ మహరాజ్‌వారిచే స్థాపించబడిన శ్రీ హనుమత్ కాళీ వర ప్రసాద బాబు ట్రస్ట్‌స్కూల్ 72వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి మన స్కూల్ పూర్వ విద్యార్థియైన డా॥ ఆర్. శ్రీధర్ సర్జికల్ అంకాలజిస్ట్, మరియు శ్రీ వినాయక రామారావుగారు (ఆశ్రమం ఇంటర్నల్ ఆడిటర్, ముంబయి), శ్రీ డా॥ టి. వి రమణయ్యగారు, కరస్పాండెంట్ కె.వి. రమణగారు ప్రసంగించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగినవి. విద్యార్థులందరికీ స్వీట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమం కట్టమూరు బాబూ భక్తసమాజ్‌వారు స్పాన్సర్ చేశారు.



# శ్రీబాబూజీ ఉవాచ - పరాశర ప్రసాద్

13-1-1980

ఈరోజు భోగి పండుగ. శ్రీ బాబూజీ ఉదయం వ్యాహ్యాళికి వచ్చారు. ఏమిటి విశేషాలు? అని ప్రశ్నించారు. శ్రీ పురుషోత్తంగారు నాతో మాట్లాడుతూ "రోజూ ఆశ్రమానికి వెళ్లటం ఎందుకయ్యా! గురుదేవుడు సర్వ సమర్థుడు కదా!" అని అన్న విషయాన్ని బాబూజీకి విన్నవించాను.



శ్రీ బాబూజీ మాట్లాడుతూ 'ఆయన అన్నది కరెక్టే. కాని వాచా వేదాంతము పనికి రాదు. అది ఆచరణలో ఉండాలి. నా గురుదేవుడు సర్వసమర్థుడు నన్ను రక్షించగలడు అన్న భావన మంచిదే. గురుదేవునియందు పరిపూర్ణ విశ్వాసంతో అట్టి భావన కలిగియుండాలి. విశ్వాసమే మనలను రక్షిస్తుంది. విశ్వాసమే భక్తి. భక్తి నుండియే శక్తి వస్తుంది. అట్టి శక్తియే పరమాత్మ. విశ్వాసం గాఢంగా ఉంటేనే ఫలిస్తుంది. చిల్లులున్న కుండలో నీరు నిలువదు. చిల్లులులేని ఘటములో మాత్రమే నీరు నిలుస్తుంది. మన హృదయంలో గాఢవిశ్వాసం ఉన్నప్పుడు మాత్రమే భక్తి పెంపొందుతుంది. చిల్లులులేని కుండలో నీరు మాత్రమే మొక్కల పోషణకు వినియోగ పడుతుంది. విశ్వాసము లేనిచోట భక్తి ఉండదు. భక్తి సగుణమైనది. విశ్వాసము నిర్గుణమైనది. నిర్గుణ తత్త్వము సగుణము నుండియే ఉద్భవించింది. సగుణోపాసనలో ఆరాధన, అలంకరణ చేసి తన్మయత్వము పొంది, భక్తి పరాకాష్ఠ చేరినపుడు ఉన్మాదస్థితి పొంది నిర్గుణత్వము పొందుతుంది.

శ్రీ పాండురంగ భక్తుడైన గోరాకుంభారు సగుణోపాసకుడు. అయితే భక్తిలో పరాకాష్ఠకు చేరుకుని తన్మయత్వంలో తన కుమారుని త్రొక్కివేస్తాడు. భార్య చేసిన హెచ్చరిక తన్మయత్వంలో ఉన్న అతడికి వినిపించదు. ఈ ఆనంద స్థితియే తురీయస్థితి. అట్టి ఆనందాన్ని ఎల్లవేళలా అనుభవించగలిగినవారే మహాత్ములు, సమర్థసద్గురువులు. వారు ఎప్పుడూ సహజ సమాధిస్థితిలో ఉంటారు. మహాత్ములు ఇంద్రియ

వ్యాపారములు నిర్వహిస్తున్నప్పటికీ, వారి మనస్సు పరమాత్ముని ఆధీనమై ఉంటుంది. జ్యేష్ఠ మాసంలో వివాహమైన నూతన దంపతులు ఆషాఢమాసంలో వేరుపడినపుడు శారీరకంగా వేరుగా ఉన్నప్పటికి, నిత్యకర్మ నిర్వహిస్తూ వారి ఇరువురి మనస్సులు ఒకరిపై మరొకరికి లగ్నమై ఉంటాయి. వారిద్దరూ శ్రావణమాసంలో కలుసుకోగానే అమిత ఆనందాన్ని పొందుతారు. అట్టి ఆనందాన్ని మహాత్ములు సహజ సమాధి స్థితిలో పొందుతారు. మనస్సు అట్టి ఆనందాన్ని రుచి చూసిన పిమ్మట తిరిగి విషయ సుఖాలను కోరదు. అట్టి ఆనందాన్ని పొందింపచేసేవాడే గురుదేవుడు. కాని గురుదేవులయందు భక్తి, విశ్వాసము, వినయ విధేయతలు కలిగిఉండాలి. దాని ద్వారా గురుదేవులకు అతిసన్నిహితులై వారి హృదయంలో స్థానాన్ని ఆక్రమించటానికి అవకాశం ఉంది.

కొన్ని సందర్భాలలో గురుదేవులు శిష్యులను కఠినంగా హెచ్చరించటం కద్దు. అయితే అది ద్వేషం చేతకాదు. అది శిష్యులను పరీక్షించే విధానాలలో ఒకటి. గురుదేవులు ఇచ్చిన చనువును అపార్థం చేసుకొని చులకన భావంతో ప్రవర్తించినట్లయితే పతనం తప్పదు. సూర్యభగవానుడు అందరికీ కాంతి వెదజల్లుతాడు. అయినప్పటికి సూర్యునికి ఎదురుగా నిలబడి నేరుగా సూర్యుణ్ణి చూచినట్లయితే కండ్లకు చీకటి కమ్మి చూపుకే నష్టం కల్గుతుంది.

మాతృప్రేమ గొప్పది. తల్లిని అమిత భక్తితో చూస్తేనే ఆమె హృదయంలో పవిత్రస్థానం ఆక్రమిస్తాడు. మాతృప్రేమని మరపించేది లేదు. అయితే అటువంటి తల్లిని హింసించేవాడు పతనమౌతాడు. వాడి పతనానికి కారణం మాతృప్రేమలో లోపమా? లేక వాడి విశ్వాసములో లోపమా? అమితంగా సిగరెట్లు కాల్చే వ్యక్తి పవిత్ర దేవాలయానికి వెళ్ళేటప్పుడు సిగరెట్లు ఆ దేవాలయ సమీపంలో కాల్చడు. ఆ దేవాలయంలో ఎన్ని గంటలున్నా కాల్చడు. ఏ శక్తి అతనిని ఆ సిగరెట్లు కాల్చకుండా ఆపగల్గింది! ఆ శక్తి బలవత్తరమైనది. అదే విశ్వాసము. ఆ శక్తి, భక్తి, వినయ విధేయతల ద్వారా ఉద్భవిస్తుంది. మనలో జీర్ణించుకు పోయిన దుష్టశక్తులను సైతం ఆ శక్తి నిర్మూలిస్తుంది. పవిత్ర దేవాలయం అంటే మనకు ఎట్టి విశ్వాసము, వినయవిధేయతలు ఉంటాయో అట్టి వినయవిధేయతలనే గురుదేవులయందు ప్రదర్శించాలి.

భ్రమరం గొంగళిపురుగు చుట్టూ తిరుగుతూ ఝుంకారం చేస్తుంది. పురుగు, ఆ శబ్దానికి భయపడి తానూ ఆ నాదంలో లయమై

ఏకాగ్రత సాధిస్తుంది. తత్ఫలితంగా తన వికార రూపాన్ని కోల్పోయి చక్కని సీతాకోకచిలుకగా మారుతుంది. అదే విధంగా శిష్యులు గురుదేవుల యందు భయభక్తులు కలిగిఉండుట వలన, మనస్సు ఏకాగ్రతను సాధించి మనోవికారాలన్నీ తొలగిపోతాయి. అట్టి స్థితిలోనున్న శిష్యుడు గురువును వీడి ఉండగలడా! భక్తి ప్రపత్తులుగల శిష్యుని వీడి గురువు ఉండగలడా!

సాగరగర్భాన్ని చేరే నది పరవళ్ళు త్రొక్కుతూ ఎలా పారుతుందో, అలానే బ్రహ్మతత్త్వమును చేరే మనస్సు ఆనందసాగరంలో ఓలలాడుతూ ఉంటుంది.

గురుదేవుల బోధకోసం శిష్యులు తమ హృదయకవాటాలను తెరుచుకొని ఎదురుచూడాలి. అట్టి సందేశాన్ని జారవిడుచుకుంటే తిరిగి పొందటం దుర్లభం. ముత్యపుచిప్ప స్వాతి వానచినుకు కోసం తెరుచుకొని ఉంటుంది. స్వాతివాన చుక్క పడగానే ముత్యము ఏర్పడుతుంది. ఆ వానచినుకు నీటిపాలయితే వృథా అవుతుంది. స్వాతి వానచినుకు పడినపుడు ముత్యపు చిప్ప మూసుకొని సముద్రపు అడుగుకుపోతుంది. ఆ చినుకు ముత్యం అవుతుంది. ఆ ముత్యము చాల విలువైనది. అది శ్రీమన్నారాయణునికే అలంకారం అవుతుంది. గురుబోధని తగిన సమయంలో తన హృదయ మందిరంలో పదిలపరచుకున్న భక్తుడు అట్టి ముత్యమై, శ్రీమన్నారాయణుని హృదయాన్ని అలంకరిస్తాడు. శ్రీమన్నారాయణుడు నల్లనివాడు. ఆయనను ప్రకాశింపజేసేది అ ముత్యాలహారములోని భక్తులు మాత్రమే.

కొందరు మిత్రులు, సాధకులను అనేక విధముల లౌకికంగా ఆటంకపరుస్తారు. పరమాత్మ సర్వాంతర్యామి నీలోనూ, నాలోనూ అన్నింటా ఉన్నాడు. నీ పూజాగృహంలో ఉన్నాడు. కాబట్టి నీ ఇంట్లో నీవు సాధనచేస్తే చాలు అని ఎన్నో విధాల దుర్బోధ చేస్తారు. వారికి ఈవిధమైన లౌకికవాదం చాల అనుకూలంగా వుంటుంది.

కాబట్టి విద్యార్థియైన యోగి సీతారామాంజనేయ సంవాదములో చెప్పబడినట్లు చతుర్విధ శుశ్రూషలు చేసి తరిస్తాడు. చతుర్విధ శుశ్రూషల ద్వారా అంతఃకరణ శుద్ధిచెంది సత్యము, శాంతి, దయ, ప్రేమగా మారి భగవంతుని నిలయముగా మారుతుంది” అన్నారు.

(గత సంచిక తరువాయి) **అమ్మమాట** - జపమాల ప్రసాద

# మనలోకి మనం వెళ్ళి పోవటమే ధ్యానం

ధ్యానానికి కూర్చునేటప్పుడు నువ్వు యింతకు ముందు చూసినవి, విన్నవి అయిన దృశ్య ప్రపంచ విషయములన్నీ బయట వదిలి పెట్టి, లోపలికి రావాలి. మన అంతఃకరణ పవిత్రత చెందటం కోసమే మహాత్ములు భ్రమరకీటక న్యాయంగా తమ ప్రణవనాదాన్ని మనకు అంతటా వినిపిస్తున్నారు. మనం దానిని వినగలిగి వుండాలి. అంతకు ముందు మనం ఏ వాసనలు కలిగి వున్నామో, అవే ఇక్కడ ధ్యానానికి కూర్చునేసరికి దుర్గంధాన్ని వెదజల్లుతూ మనకి అశాంతిని కలుగజేస్తాయి. నిర్మలమైన అంతఃకరణ కలిగి వుండటానికి మన నడవడికే కారణమవుతుంది. ధ్యానం మనం ఇష్టంగా చేస్తే మనని గురుదేవులు యింకా



యింకా లోతుకు తీసుకువెళ్తారు. మనకు ఆ ధ్యాన ప్రక్రియ యందు సహజంగా ఇష్టం కలిగి వుండాలి. మనకు నిద్ర ఎందుకు అవసరం? కేవలం విశ్రాంతి కోసం. అది నీకు ఇష్టమయి వుంది. పనులుంటే నిద్ర రాదు. కానీ, ధ్యానానికిగానీ, ప్రార్థనకుగానీ కుర్చునేసరికి నిద్ర వస్తుంది ఎందుకని? ఎందుకంటే నీకు వాటియందు సరియైన అవగాహన లేదు కనుక.

**'కానివి, పోనివి కర్మముల్ చేసి కాలుని బారిని పడెదవేలరా?'** అని శ్రీగురుదేవులు కీర్తనను ఎవరిని గురించి యిచ్చారు? భగవద్గీతను ఎవరి గురించి భగవంతుడు ఇచ్చాడో, వారి కోసమే యీ కీర్తనను కూడా యిచ్చారు. 'సుధీః భోక్తా' - అంటే మంచి బుద్ధి, ఆత్మబుద్ధి కలవారే దానికి భోక్తలు. అంటే మనమే కదా!

ప్రొద్దుట నుండీ ఎన్ని పనులు చేశాము? ఎన్ని గంటలు లోకాభి రామాయణంలోను, యితర వ్యాపకాలతోను వ్యర్థం చేశాము? లోకేశ్వరుడికి ఎంతకాలం కేటాయించాము? భగవత్తత్త్వం ఎంత జుర్రుకో గలుగుతున్నాము? సాక్షాత్ నారాయణ మూర్తియే మనలని

అనుగ్రహించడానికి గురు రూపంలో వచ్చారు. పరమాత్మ లేకపోతే ప్రపంచానికి ఉనికే లేదు. ఆ ప్రపంచం లేకుండా నువ్వు ఎంతసేపు వుంటావు?

నిద్ర, మలవిసర్జన భౌతిక దేహారోగ్యానికి ఎంత ముఖ్యమో, ఆధ్యాత్మికంగా కూడా అవి రెండూ చాలా అవసరం. జన్మజన్మాంతరాల నుండి ఆర్జించిన మలాన్ని విసర్జించాల్సినదే. అదేవిధంగా జన్మజన్మల నుండి కూడబెట్టుకుంటూ వచ్చిన వాసనలు, గుణాలు, అవిద్య నశించి మన చిత్తానికి విశ్రాంతి కావాలంటే అది కేవలం ధ్యానం ద్వారానే వస్తుంది. ఆ నిద్రే 'సమాధి స్థితి'. భగవంతుడి (గురుదేవుడి) ఆలోచనలతో లతలా అల్లుకుంటూ వెళ్ళిపోవాలి. భావన ద్వారా కర్మ రహితం చేసుకోవచ్చు. శరీరానికి వృద్ధాప్యం వస్తుంది. కానీ లోపల వున్నవాడికి వృద్ధాప్యం లేదు. హాయిగా కూర్చుని ఏమీ చేయకుండా నిశ్చింతగా ఆలోచించుకోవడానికి నువ్వు టైమ్ ఇవ్వటం లేదు. దాని కోసమే యీ ధ్యానానికి కూర్చోవడం.

ధ్యానానికి కూర్చునేసరికల్లా నీ శరీరం, మనస్సు, నిద్ర, ఒక్కొక్కటే లేవడం మొదలుపెడతాయి. వాటికి లొంగిపోకూడదు. ధీరత్వంగా కూర్చుని గురునామం, గురుబోధ, గురులీలలు గుర్తుచేసుకోవచ్చు. ఆ బోధలో మైమరచిపోవచ్చు. 'ధ్యానం' అంటే ధీ = బుద్ధి; యానం = మార్గం (ప్రయాణం). అంటే బుద్ధిని క్రమమార్గంలో, ఆత్మభావనలో నిలబెట్టడమే ధ్యానం. ధ్యానం చేసుకోవడానికి 'లక్షలు' కట్టక్కర్లేదు. 'లక్ష్యం' వుంటే చాలు. నువ్వెందుకు ధ్యానం చేస్తున్నావు అన్న అవగాహన వుండాలి. ఈ ధ్యాన ప్రక్రియకు కావలసినటువంటి అఖండ సాధనా సంపత్తిని, అఖండ భక్తి, జ్ఞాన, వైరాగ్యములను అఖండ ఆయురారోగ్యములను ఐశ్వర్యములను ప్రసాదించి గురుపాదుకలు సర్వదా కాపాడుగాక! సుఖీభవ! సుఖీభవ!

# త్రిపురా రహస్యం

(గత సంచిక తరువాయి)

## జ్ఞాన ఖండం

- రమణ ప్రసాద్



| ప్రశ్న | సమాధానం |
|---|---|
| 1.ఆకాశంకంటె విశాలమైనది ఏది? పరమాణువుకంటె సూక్ష్మమైనది ఏది? | బ్రహ్మరూపమైన చైతన్యం. |
| 2.దాని స్వరూపం ఏమిటి? | స్ఫురణం |
| 3.ఎక్కడ ఉంటుంది? | తనలోనే. |
| 4.ఒకే వస్తువు అతి విశాలం;అతి సూక్ష్మం ఎలా అవుతుంది? | అన్నింటికీ ఉపాదానం కారణం కాబట్టి అంతటా వ్యాపించి ఉన్నందున గ్రహించుటకు వీలు లేదు. |
| 5. స్ఫురత్వం అంటే? | చిన్మాత్రమే! చైతన్యమే! |
| 6.ఆత్మ అంటే ఏమిటి? | చిన్మాత్రమే! |
| 7.చైతన్యం ఎక్కడ ఉంటుంది? | బుద్ధిలో. |
| 8.దానిని పొందటానికి సాధనం ఏమిటి? | చిత్తైకాగ్రత |
| 9.దానిని పొందితే కలిగే ఫలం? | ఇక జన్మ ఉండదు. |

| | |
|---|---|
| 10. బుద్ధి అంటే ఏమిటి? | అవ్యక్తమనే జడశక్తి ఆవరించిన చైతన్యం. |
| 11.దాని ఏకాగ్రత అంటే ఏమిటి? | దృశ్యానికి విముఖమై స్వాత్మలో విశ్రమించటం. |
| 12.జన్మ అంటే ఏమిటి? | దేహమే ఆత్మ అనే బుద్ధి. |
| 13.చైతన్య ప్రాప్తి ఎందుకు కలగటంలేదు? | అవివేకం వల్ల. |
| 14.దేనితో చైతన్యం పొందవచ్చు? | ఆత్మతోనే. |
| 15.దేహాత్మరూపమైన జన్మ ఎందుకు కలుగుతోంది? | కర్తృత్వాభిమానం వల్ల. |
| 16.అవివేకం అంటే ఏమిటి? | దేహం ఆత్మ ఒకటే అనే జ్ఞానం. |
| 17.ఆత్మ అంటే ఏమిటి? | నీ స్వరూపాన్నే ప్రశ్నించి తెలుసుకో. |
| 18.కర్తృత్వాభిమానం అంటే ఏమిటి? | నేనే కర్తను అనే వాసనారూపమైన అభిమానం. |
| 19.అవివేకం దేనితో నశిస్తుంది? | విచారంతో, ఆలోచనతో. |
| 20. ఈ విచారం ఎలా కలుగుతుంది? | వైరాగ్యంతో. |
| 21వైరాగ్యానికి కారణం ఏమిటి? | విషయాలయందు దోష దృష్టి |
| 22విచారమంటే ఏమిటి? | జిజ్ఞాసతో కూడిన దృక్, దృశ్య వివేకం. |
| 23వైరాగ్యం అంటే ఏమిటి? | దృశ్య విషయాలపై రాగం వదలటం. |
| 24.దోష దృష్టి అంటే ఏమిటి? | దృశ్యము, దుఃఖ సాధనాలను తెలుసుకోవటం. |
| 25.దేనివలన ఇది కలుగుతుంది? | దేవతానుగ్రహం వలన‘ |
| 26.దేవతానుగ్రహం దేనివలన కలుగుతుంది? | భక్తి వలన. |
| 27.భక్తి ఎలా కలుగుతుంది? | సత్సంగం వలన. |
| 28.దేవత ఎవరు? | జగత్తును నియమించే పరచితి. |
| 29.భక్తి అంటే ఏమిటి? | దేవతపై త్రికరణాలను లగ్నంచేయటం. |
| 30.సత్పురుషులంటే ఎవరు? | శాంతం. దయ కలవారు. |
| 31.లోకంలో ఎప్పుడూ భయంతో ఉండేవారు ఎవరు? | మహా ధనవంతులు. |
| 32.ఎప్పుడూ దుఃఖించేవారు ఎవరు? | పెద్ద కుటుంబంవారు. |
| 33.ఎప్పుడూ దీనంగా ఉండేది ఎవరు? | ఆశ కలవాడు. |
| 34.భయం లేనివాడెవరు? | సంగరహితుడు. |

| | |
|---|---|
| 35.దుఃఖం లేనివాడెవరు? | మనస్సును జయించినవాడు. |
| 36.దీనుడు కానివాడెవరు? | జ్ఞాని. |
| 37.ఎవరిని లోకంలో గుర్తించలేము? | జీవన్ముక్తుని. |
| 38.విదేహుడైనా కనపడేది ఎవరు? | జీమన్ముక్తుడే! |
| 39.నిష్క్రియుడైనాసక్రియుడెవరు? | జీమన్ముక్తుడే! |
| 40. ఉన్నదేది? | దృక్కు. |
| 41. లేనిదేది? | దృశ్యము. |
| 42అత్యంతం, అసంభవం ఏది? | దృశ్యమే లేదు కాబట్టి దృశ్య వ్యవహారమూ లేదు. |

హేమాంగదుడు "నీ ప్రశ్నలన్నిటికీ సమాధానం చెప్పాను. నా సోదరుని వదలిపెట్టు." అన్నాడు బ్రహ్మరాక్షసుడు రుక్మాంగదుని వదలిపెట్టాడు.

బ్రహ్మరాక్షసుడు బ్రాహ్మణుడైనాడు. ఆయన ఇలా చెప్పాడు,"నేను మగధ దేశంలో ఉండిన బ్రాహ్మణుడను. పండితాహంకారంతో అనేకమంది విద్వాంసులను, పండితులను ఓడించాను. ఒకనాడు మగధరాజ సభలో పరాపర విద్యలు తెలిసిన ఒక అష్టకునితో వాదానికి దిగి, ఆయన చెప్పినవన్నీ వేద ప్రమాణాలతో ఉన్నా, నేను తర్కంతో ఖండించాను. ఆయన ఏమీ మాట్లాడలేదు. కాని ఆయన శిష్యుడైన కాశ్యపుడు నన్ను చిరకాలం బ్రహ్మ రాక్షసుడవు అవుతావని శపించాడు. నేను ఆ అష్టకుని క్షమాభిక్ష వేడాను. ఆయన, "నువ్వు నీ ప్రశ్నలకు ఆక్షేపాలు తెలిపావు. ఆ ఆక్షేపాలకు సమాధానాలు ఇవ్వగలిగేవాడు నీ వద్దకు వచ్చినప్పుడు నీకు శాప విముక్తి కలుగుతుంది" అన్నాడు. "ఇప్పుడు నీ వల్ల శాప విముక్తి కలిగింది" అన్నాడు. వసుమంతుడు మళ్ళీ కొన్ని ప్రశ్నలు అడిగాడు. హేమాంగదుడు వాటికి సమాధానాలు ఇచ్చాడు. హేమాంగదుడు తన సోదరునితో తన పట్టణానికి వెళ్ళాడు. అని తన కథనం ముగించాడు దత్తాత్రేయుడు.

## 22వ అధ్యాయం

పరశురాముడు : భగవన్! హేమాంగదుడు వసుమంతునికి ఇచ్చిన సమాధానాలు ఏమిటో సెలవియ్యండి.

దత్తాత్రేయుడు: వసుమంతుడు హేమాంగదుని ఇలా అడిగాడు," తత్త్వం పూర్తిగా తెలిసిన నీవు లోక వ్యవహారాన్ని ఎలా నిర్వర్తించ గలుగుతున్నావు?

హేమాంగదుడు : జ్ఞానం రెండు విధాలు. ఆత్మ స్వరూపం ఒకటి, సోహం రూపమైన ప్రత్యభిజ్ఞా స్వరూపం ఇంకొకటి. లోక వ్యవహారం స్వాత్మ స్వరూపానికి విరుద్ధం కాదు.

ఉత్తమ జ్ఞానికి స్వరూప స్థితి ఎప్పుడూ ఉంటుంది. అందువల్ల అతని దృష్టిలో సమాధి స్థితికి, వ్యవహార స్థితికి భేదం లేదు.

జ్ఞానం గురువాక్యం వల్లగాని, శాస్త్రం వల్లగాని, అనుభవ ప్రమాణం వల్లగాని కలిగితే అతడు ముక్తుడే. సర్వమూ చిద్రూపమే అనే అనుభవం ఉన్న మధ్యమ జ్ఞానుల కర్మ జ్ఞానాగ్నిలోదగ్ధమవుతుంది ప్రారబ్ధ కర్మ శేషం వారికి ఉండదు.

ఇది విన్న తరువాత, వసుమంతునికి సర్వ సందేహాలు తీరిపోయి స్పష్టమైన విజ్ఞానం కలిగి రాజపుత్రులచే పూజింపబడి ఇంటికి వెళ్ళిపోయాడు. దత్తత్రేయుడి మాటలు విని, పరశురాముడు, ఓ గురుదేవా! నీవు చెప్పినది విన్నాను. నా సంశయాలు తొలగిపోయాయి. శుద్ధ చిదాత్మ తత్త్వం తెలిసింది. చిద్రూపమైన నా ఆత్మే అంతటా ప్రకాశిస్తోంది అని తెలుసుకున్నాను. నా మనస్సులో బాగా నాటుకోవటానికి ఆ తత్త్వ సారం సంక్షేపంగా మళ్ళీ నాకు చెప్పండి.

దత్తాత్రేయుడు: చిద్రూపమైన ఆత్మే నేను అని అనుభవిస్తున్నావు కదా! ఆ చిత్తే(ప్రకాశమే, జ్ఞానమే) తన్మయి, పరరూపిణి, పరమేశాని, పరమేశ్వరి. అది తెలుసుకోవటానికి "స్వరూపస్ఫూర్తి" అనే ధర్మం తెలుసుకోవాలి. స్వరూపస్ఫూర్తి అంటే "తనరూపంలోనే తాను ప్రకాశించటం"

సహజంగా నీవు అద్దం లాగా శుద్ధ చిద్రూపుడవే. ప్రతిబింబాలవంటి దేహేంద్రియాదులకు ఆశ్రయంగా ఉన్నావు, సహజ నిర్వికల్పమైన నీ శుద్ధచితి, జ్ఞేయ కార్యాలకంటె ఏమాత్రం భిన్నం కానందువల్ల, తానే అయినందువల్ల, ఇంక తెలుసుకొనవలసినది, చేయవలసినది ఏదీ లేనందువల్ల, తానుగా ఏదీ తెలుసుకోదు. ఏమీ చేయదు. అలాగే ఆ పరాచితి సర్వాంతర్యామిణిగా సర్వమే అయినందువల్ల ఏ క్రియ చేయదు. ఈ జగత్తంతా ఆమెలోనే భాసిస్తున్నది. వుపాధులు (దృశ్యాలు) లేనప్పుడు ఏ దుఃఖ లేశమూ లేని మహానందం ప్రకాశిస్తుంది. ఆనందమే ఆమె స్వరూపం. అదే అందరూ పొందగోరేది. ఆ ఆనందం ఆత్మస్వరూపమే!



# శ్రీ బాబు బృందావన ధామము -
# శ్రీ స్వామి నారాయణ్ అక్షర ధామము



శ్రీబాబూజీ మహరాజ్ వారు, స్వామినారాయణ్ వారు బాల్యంలో మానవాళిని ఉద్ధరించటానికి చేసిన మహోపకారాల గురించి తెలుసుకొందాం:

శ్రీబాబూజీ మహరాజ్

ఒక అరణ్యమార్గంలో ఆటవిక దంపతులు దారిలో వెడుతూ చూస్తే ఒక వాగు ఒడ్డున ముద్దులు మూటకట్టే బాలుడొకడు తన బుల్లి పాదాలను నీటిలో ఊపుతూ ఆడుకుంటున్నాడు. "బాబూ! నువ్వెవరు?" అని అడిగారు. ఆ బాలుడు చూపుడు వ్రేలితో తనను చూపుకొని, "నేను నేనే" అన్నాడు. "మీ అమ్మ పేరేమిటి బాబూ!"అని వాళ్ళు అడిగారు. ఆ బాలుడు తన వేలితో భూమిని చూపించాడు. "మరి మీ నాన్న పేరు?" అని అడిగితే ఆకాశం వైపు చూపించాడు. "భూమి నా తల్లి ఆకాశం నా తండ్రి" అని ఆ పిల్లవాడు చెబుతున్నట్లుగా అనిపించింది. చీకటి పడుతుంటే ఆ బాలుని వదలి వెళ్ళలేక, ''బాబూ! మాతో వస్తావా?'' అని అడిగితే ఆ బాలుడు ముసిముసి నవ్వులు నవ్వుతూ వారి చేతులలో ఒదిగి పోయాడు. అలా కొంతకాలం వాళ్ళను మురిపిస్తూ పెరిగాడు. వారేదైనా వస్తువు కోసం వెదుకుతుంటే, ''అమ్మా!అదిగో, అక్కడ ఉంది'' అని అది ఉన్నచోటు సరిగ్గా చూపించేవాడు. ఇలా చుట్టు పక్కల వాళ్ళను కూడా ఆశ్చర్యపరుస్తూ,''ఇతడు సామాన్యుడుకాడనిపించి ఉన్నట్లుండి



అదృశ్యమయ్యేవాడు.

కొంతకాలం తరువాత మరొకచోట కొందరు ముఠా కూలీలు ఏదో పనిమీద వెళ్తుంటే, వారితో బాటు నడుస్తూ కనిపించాడు. కాని వారు అతనిని ఆటవిక దంపతులతో ఉండగా చూసినట్లు గుర్తించి అడిగితే,"ఔను" అన్నాడు. వారు ఒక కాలువ దాటవలసి వచ్చింది. ఆ కాలువ దాటుతుంటే హఠాత్తుగా వరద పెద్ద ఎత్తున వచ్చింది. ఎవరికి వారు చెల్లాచెదురై ఈదుకుంటూ తమ ప్రాణాలను రక్షించుకున్నారు. ఈ బాలుని సంగతి గుర్తుకు వచ్చి వెనక్కి వెళ్లి చూస్తే బాలుడు కనిపించలేదు. కాని వాళ్లు కొంతదూరం వెళ్ళే సరికి ఆ బాలుడు వారి మధ్యనే నడుస్తూ కనిపించాడు. నీళ్ళలో మునిగిన జాడలేవీ కనిపించలేదు. వారు ఆశ్చర్యపడుతూ,"నువ్వు నీళ్ళలో మునిగి పోయావనుకొన్నాము బాబూ!" అన్నాడు."క్షీరసాగరుడు మనవాడై వుండగా భయమెందుకు? అని నవ్వుతూ జవాబు చెప్పాడు. అలా వెళ్తూ



వారు ఒక బడ్డీకొట్టు దగ్గర ఆగి,"సోడాగానీ మరేదైనా కావాలా?"అని అడిగారు. వాళ్ళ ప్రశ్నకు జవాబు చెప్పకుండా," ఆ బడ్డీకొట్టు ఇంక ఎక్కువ కాలం వుండదు." అన్నాడు. ఆ కొట్టు యజమానికి కోపంవచ్చి కొడదామని ఎత్తిన చెయ్యి ఆ బాలునిఅమాయకమైన ముఖంచూస్తూ అలాగే నిలబడిపోయాడు.

ఇది జరిగిన కొన్ని సంవత్సరాల తరువాత ఆ కొట్టు యజమానికి వ్యాపారంలో బాగా కలిసి వచ్చింది. ఆ బడ్డీకొట్టు తీసివేసి ఒక పెద్ద మేడ కట్టి అందులో పెద్ద హొటల్ ప్రారంభించాడు. అతని వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా పెరిగింది. అతనికి ఆ బాలుడు చెప్పిన మాటలు గుర్తుకు వచ్చి,"అవును! ఆ బడ్డీకొట్టు లేకుండా పోయింది. దాని స్థానంలో మహా భవనమే వెలిసింది. 'ఇది ఆ బాలుని రూపంలో

భగవానుడు చేసిన ఆశీర్వాదమే' అనుకొని ఆ బాలునికోసం ఎదురు చూడసాగాడు. ఆ శుభదినం రానే వచ్చింది. ఒకనాటి ఉదయం ఆ బాలుడు తన భవనం ముందు నిలబడి ఉండటం చూసి, ఆ బాలునికి పాదాభివందనం చేసి లోపలికి ఆహ్వానించి తీసుకు వెళ్ళాడు. ఆ బాలుని ఎంతో భక్తి శ్రద్ధలతో సేవించుకున్నాడు.

ఆ తర్వాత ఆ దివ్యబాలుని దర్శనం ఎన్నో సార్లు లభించింది. ఒకసారి వారింటికి వచ్చిన ఆ దివ్యమూర్తి వారి కుమారునికి ఒక పెద్ద కోతిగా దర్శనమిచ్చాడు. తల్లి వచ్చి చూసేసరికి ఆమెకు జగన్మాతగా దర్శనం అయ్యింది. ఇంటి యజమాని వచ్చి చూసేసరికి ఏమీ ఎరుగని అమాయకుని వలె చిరునవ్వులు చిందిస్తూ సోఫాలో కూర్చొని ఉన్నాడు. ఆశ్చర్యాంబుధిలో మునిగిపోయిన ఆ దంపతులు సోఫాలో కూర్చున్న ఆ దివ్యమూర్తిని,''శ్రీహనుమత్ కాళీ వర ప్రసాద బాబు'' అని పిలుచుకున్నారు. ఆ దివ్యమూర్తియే సమర్థ సద్గురు శ్రీ హనుమత్ కాళీ వర ప్రసాద బాబూజీ మహరాజ్ వారు. ఇంకొక భక్తుడు "బాబూ! నీవెవరివి?"అని ప్రశ్నిస్తే, "నేను, నేనే, మీ బాబును. మీ అందరి మధ్యకు రావటానికి అవతరించి వచ్చాను." అని చెప్పి అదృశ్యమయ్యారు.

-సశేషం

## సమర్థ సద్గురు మాస పత్రిక సభ్యులకు విజ్ఞప్తి

ఈ క్రింద తెలిపిన సభ్యుల మాస పత్రిక చందా సెప్టెంబరు 2018, అక్టోబరు 2018, మాసాలలో ముగుస్తుంది. పత్రిక నిలిపివేసే ముందుగా మీ సభ్యత్వాన్ని పునరుద్ధరించుకొనండి.

సెప్టెంబరు 2018: AS 6750, 6751, 7362, 7365, 7578, 7579, 7582, 7583, 7584,
AS 7585, 7586, 7588, 7589, 7592, 7593, 7594, 7598, 7611.

అక్టోబరు 2018: AS 2098, 4238, 5667, 6446, 6575, 6768, 6939, 7137, 7176,
AS7177, 7367, 7368, 7369, 7372, 7377, 7381, 7388, 7603.
AS7389, 7390,7599.

మేనేజరు





శ్రీబాబూ భక్త సమాజ్ యూరోప్ (యు.కె) శాఖవారు, మిల్టన్ కీన్స్ (లండన్) యందు, కమ్యూనిటి సెంటర్‌లో శ్రీ నూనె వెంకట సుబ్బయ్య గుప్త, శిరీష వారి ఆధ్వర్యంలో ఆగస్ట్ 4వ తేదీన జరిగిన సామూహిక సత్యనారాయణ వ్రతము, కుంకుమ పూజ దృశ్యములు.



# వార్తా లహరి

**1-7-18 ఆదివారం -** శ్రీ మాతాజీవారు ఒహాయెూ - అమెరికాలో 'త్రయాహ్నిక దీక్ష సత్సంగాలు' ప్రారంభించారు. తె.జా 4గం.లకు సుప్రభాతం; 4-15ని॥ ప్రబోధం; 5గం.లకు ప్రార్థన, తీర్థప్రసాదములు. ఉదయం 9గం. నుండి శ్రీగణపతి పూజ, కలశస్థాపన, శ్రీపాదములకు, శ్రీచక్ర రాజరాజేశ్వరికి పూజ, హారతి మరియు మంత్రపుష్పము. సంకీర్తన, శ్రీమతి రేఖ, శ్రీకాంత్‌గారల ఉపన్యాసములు, శ్రీమాతాజీవారి ప్రసంగము మధ్యాహ్నం 1గం. వరకు జరిగినవి. తిరిగి సాయంత్రం 4గం. నుండి సంకీర్తన, బాలబాలికలచే జరిగిన నృత్య కార్యక్రమములో చి॥లాస్య, చి॥ముకుంద్, చి॥తీర్థబృంద, చి॥ప్రజ్ఞ, చి॥కీర్తన పాల్గొన్నారు. బృంద, మరియు ధాత్రి సంకీర్తనలో పాల్గొన్నారు.

2-7-18 సోమవారం - తె॥4గం. సుప్రభాతముతో మొదలుపెట్టి, 4-15.లకు ప్రబోధము, ప్రార్థన, సంకీర్తన, తీర్థప్రసాదములు. 9గం. పూజ, సంకీర్తన జరిగాయి. శ్రీమతి పద్మగారు, శ్రీకాళీప్రసాద్ వారణాసి వారి ఉపన్యాసములు, శ్రీమాతాజీవారి అభిభాషణలు జరిగాయి. 1గం.కు తీర్థ ప్రసాదములు జరిగినవి. తిరిగి సాయంత్రం 4గం.లకు సంకీర్తన, 5గం. శ్రీమాతాజీ అభిభాషణ, సాయంకాల అర్చన, ప్రార్థన, మహానివేదన, హారతి, మంత్రపుష్పములతో కార్యక్రమములు 7-15గం. పూర్తిచేసినారు.

3-7-18 మంగళవారం - తె॥4గం. సుప్రభాతము, 4-15ని॥ ప్రబోధము, 5గం.లకు ప్రార్థన, సంకీర్తన తీర్థప్రసాదములు. తిరిగి 10గం. సామూహిక హనుమాన్‌చాలీసా 11సార్లు పారాయణ, శ్రీచక్రార్చనలు, శ్రీసద్గురుపాద పూజ. మహానివేదన, శ్రీ అమ్మ బోధామృతము, ప్రార్థన, హారతి, కలశ ఉద్వాసన పెద్దల ఆశీర్వచనములు, మంగళహారతితో త్రయాహ్నిక దీక్ష పూర్తి అయినది. ఇతర ఊళ్ళ నుండి వచ్చిన భక్తులు తిరుగు ప్రయాణాలకు సిద్ధమయ్యారు.

4-7-18 బుధవారం - ఒహాయెూలోనే ఉన్నారు.

5-7-18 గురువారం - శ్రీమాతాజీవారు, వారితో వచ్చిన భక్తులు అంతా కొలంబస్ ఒహాయెూ నుండి 9-30ని॥బయలుదేరి ఎయిర్‌పోర్ట్‌కు వెళ్ళి 12గం. ఫ్లైట్‌లో 2గం. న్యూజెర్సీ చేరినారు. అక్కడ భక్తులు వారణాసి కాళీప్రసాద్, త్రివేణి దంపతుల ఇంట్లో బసచేశారు. ఆ చుట్టుప్రక్కల వున్న భక్తులందరూ అక్కడ ప్రార్థనకు వచ్చారు.

6-7-18 శుక్రవారం - భక్తులందరితో కలసి న్యూజెర్సీలోనే ఉన్నారు.

7-7-18 శనివారం -న్యూయార్క్ వెళ్ళి అక్కడ శ్రీవత్సల, వాసుదేవరావు

గార్లకు దర్శనమిచ్చి, సంకీర్తన చేశారు. నివేదన తీసుకుని శ్రీబాబూజీ మహరాజ్‌వారు 1988లో వచ్చినప్పుడు వున్న స్థలమును దర్శించి, గణేశ్ టెంపుల్‌కి వెళ్ళి స్వామిని దర్శించారు. (ఇంతకు ముందు ఈ ఆలయంలో శ్రీమాతాజీవారు సంకీర్తన, సంత్సంగము, సుదర్శన యాగమునకు చాలా సార్లు వచ్చి ఉన్నారు.)

8-7-18 ఆదివారం - తె॥5-30ని॥లకు అక్కడి నుండి ఫ్లైట్‌లో శాన్ ఫ్రాన్సిస్కోకు బయలుదేరి 9-30ని॥లకు చేరుకున్నారు. శ్రీ సుధ వారింట్లో బస చేశారు. ఈ రోజు శ్రీగురుదశమి. సద్గురుపాదపూజ, మహాప్రసాద వితరణ జరిగినవి.

9-7-18 సోమవారం - తె॥ అనుష్ఠానము, పూజ అనంతరం 6-30ని॥ బయలుదేరి ఫ్లైట్‌లో వాషింగ్టన్ డి.సి. సాయంత్రం 5-30ని॥ చేరారు. శ్రీ హనుమత్కాళీప్రసాద్, అలేఖ్య దంపతుల ఇంట్లో బసచేశారు. (శ్రీప్రసాద్ చిన్నతనంలో శ్రీబాబూజీ నైజీరియా వెళ్ళినప్పుడు అక్కడ ఆయనతో కలసి ఆడుకున్న ధన్యుడు. 10-7-18 మంగళవారం కూడా అక్కడే వున్నారు.

11-7-18 బుధవారం - శ్రీ విజయేశ్వరానంద ప్రసాద్‌గారి మనుమడు (చిన్నతనంలో ఆశ్రమంలోనే వుంటూ రోజూ శ్రీగురుదేవుల సుప్రసాదాన్నే ఆహారంగా తీసుకుని, తిరిగి జీవితాన్ని పొందిన వారు) పవన్ గిరిజ దంపతుల ఇంటికి భక్తులతో కలిసి శ్రీమాతాజీ వెళ్ళి అక్కడ వారి గృహంలో ప్రార్థన, సంకీర్తన, మహాప్రసాదం తీసుకుని రాత్రి 11గం. తిరిగి ప్రసాద్ గారింటికి చేరుకున్నారు.

12-7-18 గురువారం - ప్రాతఃకాల ప్రార్థన అనుష్ఠానాలు పూర్తి చేసుకుని 12గం. లకు శ్రీప్రసాద్ అలేఖ్య దంపతుల చేత శ్రీసద్గురుపాదపూజ చేయించారు. సాయంకాలం ప్రార్థన జరిగినది.

13-7-18 శుక్రవారం - సాయంత్రం 6గం. శ్రీ అనిల్ లలిత వారింట్లో ప్రార్థన, సంకీర్తన, మహాప్రసాద వితరణ జరిగినవి. తిరిగి రాత్రి 8-30ని॥ శ్రీ విజయ శ్రీనివాస్ రవికాంత్ వారింట్లో సంకీర్తన చేసుకుని రాత్రి 10-30గం. తిరిగి ప్రసాద్ గారింటికి వచ్చారు.

14-7-18 శనివారం - తె॥కార్యక్రమాలన్నీ ముగించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు ఇచ్చి, శ్రీ ప్రసాద్‌గారింటి నుండి 8గం.లకు బయలుదేరి ఎయిర్‌పోర్ట్ నుండి 10-30 ని॥ ఫ్లైట్‌లో బయలుదేరి 15-7-18 ఆదివారం రాత్రి 8-15ని॥లకు ఇండియా చేరుకున్నారు. హైదరాబాద్ బ్రాంచికి రాత్రి 9-30ని॥ చేరారు. 16-7-18 సోమవారం హైదరాబాదులోనే వున్నారు.

17-7-18 మంగళవారం - ఉదయం 9గం.లకు బయలుదేరి శ్రీకాళీవనాశ్రమము నంబూరుకు సాయంత్రం 4-30ని॥ చేరారు.

22-7-18 ఆదివారం - శ్రీపరాశర ప్రసాద్‌గారి సహస్రచంద్రోదయ శాంతి కార్యక్రమములు శ్రీకాళీగార్డెన్స్‌లో ప్రాతఃకాలం 6-15ని॥ గోపూజ, శ్రీపాదుకా ప్రదక్షిణతో ప్రారంభమై, సాయంత్రం 6-30ని॥ శ్రీసద్గురు పాదపూజ, ఆశీర్వచనములతో రాత్రి 9గం.లకు శ్రీ మాతాజీవారి పర్యవేక్షణలో పూర్తి అయింది. శ్రీపరాశర ప్రసాద్‌వారు చేసిన సేవల గురించి, శ్రీ బాబూజీ దివ్యస్మృతులు 11భాగాలుగా శ్రీగురుదేవులే స్వయంగా వారిని రచించమని అనుగ్రహించటం గురించి, నలుగురు గురు సోదర సోదరీమణులు, శ్రీమాతాజీవారు వారిని ప్రశంసించారు.
23-7-18 సోమవారం - తొలిఏకాదశి సందర్భంగా జరిగిన పాదపూజలో శ్రీమాతాజీవారు పాల్గొన్నారు. ఏకాహం జరిగింది.
24-7-18 మంగళవారం - దివ్యాత్ములైన బచ్చుపాండురంగ శ్రీశైలరావు గారి స్మృతితో వారి కుటుంబ సభ్యులు శ్రీసద్గురుదేవులకు పాదపూజ చేసుకున్నారు.
25-7-18 బుధవారం - శ్రీ తమ్మన వెంకటనారాయణగారి ప్రథమ వార్షిక ఆరాధన శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన వారి పుత్రులు చేసుకున్నారు.
27-7-18 శుక్రవారం - శ్రీగురుపూర్ణిమ, సత్సంగము 10గం. మాతాజీవారి బోధామృతము, తదుపరి శ్రీ పరాశర ప్రసాద్, శ్రీ సుషుమ్నా ప్రసాద, శ్రీ అశోక ప్రసాద్ వారల ప్రసంగాలు జరిగినవి. 1-30ని॥ శ్రీసద్గురు పాదపూజ జరిగినది. రాత్రి 12గం.లకు సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా సామూహిక ధ్యానము, శ్రీ జపమాల ప్రసాద, శ్రీ అరుంధతీ ప్రసాద, శ్రీ పాలూరి కాళీప్రసాద్, శ్రీమాతాజీవారల ప్రసంగాలు బృందావనంలో తె॥ 3గం.ల వరకు జరిగినవి.
29-7-18 ఆదివారం - తె॥ 3-30ని॥ బయలుదేరి శ్రీమాతాజీ చెన్నై 11గం.లకు చేరుకున్నారు. శ్రీకృష్ణమోహన్, రంగాదేవి దంపతుల ఇంట్లో బస చేశారు. ప్రార్థన సమయంలో అక్కడి భక్తులందరూ వచ్చారు. 30-7-18 అక్కడే ఉన్నారు.
31-7-18 మంగళవారం - తె॥2-30ని॥ బయలుదేరి విమానాశ్రయానికి వెళ్ళి, 5-30ని॥ యు.కె ఫ్లైట్‌లో లండన్ అక్కడి కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12గం.లకు చేరుకున్నారు. అక్కడ భక్తులందరూ విమానాశ్రయానికి వచ్చారు. అందరూ కలసి శ్రీ వెంకట సుబ్బయ్య గుప్త, శిరీషగారల ఇంటికి చేరుకున్నారు.

# శ్రీ కృష్ణ కర్ణామృతము

(గత సంచిక తరువాయి) - సుశీలా ప్రసాద

**తృతీయాశ్వాసము - 99వ శ్లో॥**

**సాయఙ్కాలే వనాన్తే కుసుమిత సమయే సైకతే చన్ద్రికాయామ్।**
**త్రైలోక్యాకర్షణాఙ్గం సుర నర గణికా మోహనా పాఙ్గ మూర్తిమ్।**
**సేవ్యం శృఙ్గారభావైర్నవరస భరితైర్గ్యాపకన్యా సహస్రై।**
**ర్వన్దే౽ హం రాసకేళీరత మతిసుభగం వశ్యగోపాలకృష్ణమ్ ॥**

తాత్పర్యము -

వసంత కాలమందు రమణీయమగు యమునా తీరమందు, ఇసుక తిన్నెల యందు, సాయంకాలమందు, వెన్నెల కాయుచుండగా, మూడు లోకములను వశపరచుకొనెడి అవయవములు కలవాడు, దేవ మానవ గణములకు మోహమును పుట్టించునట్టి కడకన్నులు కలవాడు, నవ రసములతో నిండిన వేలకొలది గోప కన్నెకల చేత శృంగార భావముతోడ సేవింప తగినవాడు, రాసక్రీడయందు ఆసక్తిలవాడు, మిక్కిలి సౌందర్యము కలవాడుప్రేమ భక్తి భావములు గలవారికి వశుడైన ఆ గోపాల కృష్ణునికి నేను నమస్కరిస్తున్నాను.



## శ్రద్ధాంజలి

శ్రీబాబూజీ భక్తులు, ఆశ్రమవాసులు అయిన శ్రీమతి కనుమూరి హిమగిరి కుమారి (మామిళ్ళయ్య గారి భార్య) 7-8--2018 మంగళవారం నాడు శ్రీ సద్గురు సాయుజ్యం పొందారు. వీరి వయస్సు 64 సంవత్సరాలు. సద్గురు దేవులు వీరి ఆత్మకు శాంతిని ప్రసాదించెదరు గాక! వీరి కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

# యోగవాశిష్ఠము

(గత సంచిక తరువాయి) - సుషుమ్నా ప్రసాద

## ఇక్ష్వాకుని కథ

నాల్గవ భూమిక సత్యపత్తి అంటారు. ఈ స్థితిలో వాసనలన్నీ నిర్మూల మవుతాయి, ఇది స్వప్నావస్థకు చెందినది, ఈ స్థాయిలో ప్రపంచమొక స్వప్నములా గోచరిస్తుంది. ఈ నాల్గవ భూమికను చేరుకొన్నవారు, యీ విశ్వంలోని అన్ని వస్తువులను సమదృష్టితో చూస్తారు.

ఐదవ భూమిక అసమాసక్తి, ప్రపంచములోని వస్తువుల పట్ల సంపూర్ణంగా అనుబంధరహితమై వుంటుంది. ఈ భూమికలో వుపాధికాని, మెలుకువగాని, స్వప్నంగాని వుండదు, దీనినే జీవన్ముక్త స్థితి అంటాము. ఇందులో ఆనంద స్వరూపానుభవము మచ్చ లేని, సంపూర్ణ జ్ఞానముతో నిండి వుంటుంది, ఈ స్థితి సుషుప్తిని పోలి వుంటుంది.



పదార్థ భావన ఆరవ భూమిక, అందులో సత్యాన్ని గురించిన జ్ఞానమున్నది, ఏడవ స్థాయి తురీయావస్థ లేక అతీంద్రియ స్మృతి అనబడుతుంది. అదే మోక్షము, అది తురీయాతీత భూమిక యని కూడ పిలువబడుతుంది, ఆ స్థితిలో సంకల్పాలు లేవు, గుణాలన్నీ అదృశ్యమవుతాయి, ఇది మనస్సుకు, మాటకతీతమైనది, ఈ యేడవ భూమికలో విదేహముక్తి లభిస్తుంది.

అహంకారము, కోరికలు, గుణములు, మమకారము మున్నగు వాటి నుండి, స్వేచ్ఛను పొందిన వాడు జీవన్ముక్తుడు. అతని కందరిపట్ల సమదృష్టి వుంటుంది. అతను పరిపూర్ణమైన శాంతిని, శాశ్వతానందమననుభవిస్తాడు. అతని మనసెప్పుడు క్షోభించదు. వ్యాపారములో నిమగ్నమైనా లేక విరమించినా అతను కుటుంబముతో వున్నా లేక వొంటరి వాడైనా, తాను నాశరహితమైన ఆత్మగా లేక బ్రహ్మముగా గుర్తించినవాడు దేనికి భయపడడు, లెక్కచేయడు, దేనికీ విచారించడు.

అతనే జీవితములో స్వేచ్ఛను పొందినవాడు. తన కాద్యంతములు, నశింపు, మరణము లేదని తెలుసుకొన్నవాడు, ఎవరి స్వభావమైతే స్వచ్ఛమైన యెరుకతో కూడి వున్నదో, అట్టి వ్యక్తి యెప్పుడు ప్రశాంతంగా, వొడిదుడుకులు లేకుండా, ప్రశాంతంగా వుంటాడు. అట్టి వాడు దుఃఖించటానికెట్టి కారణము వుండదు, ఎవరైతే "ఇది నేను, అది వేరొకరు, యిదినాది, "అది వేరొకరిది" అనేటు వంటి జ్ఞానానికి తిలోదకాలిస్తాడో, అతను

వెంటనే ఆత్మ జ్ఞానమును పొందుతాడు. శబ్ధ, స్పర్శ, రూప, రస గంధములకు సంబంధించిన విషయానందము, వాసనల ద్వారా పొంది, తాత్కాలిక సుఖమును అనుభవిస్తాడు. ఆ వస్తువు నశించగానే, అతను బాధకు గురవుతాడు. వాసనలన్నీ పూర్తిగా నశించినా లేక అది కొంచెం, కొంచెంగా క్షీణించినా, నీవా వస్తువులలో యెలాంటి సౌఖ్యమును పొందవు. ఒక సామాన్య వ్యక్తికి, వొక వస్తువు వుండటము, లేకపోవటమనే ఆనందమునుగాని, బాధకుగాని కారణము, సుఖ, దుఃఖాలను విడదీయలేము. బాధకు సౌఖ్యమే కారణము, వాసనలు నశిస్తే, కర్మల వలన సుఖము కాని దుఃఖము కాని రాదు, వారు వేల్చిన బీజముల లాంటివారు. ఎవరికైతే వస్తువుల పట్ల ఆకర్షణలేదో, అతను ప్రశాంత మనస్కుడై వుంటాడు. అప్పుడు సంచిత, ఆగామి కర్మలు విచ్ఛేదములు, యీ శరీరమనే పత్తి చెట్టు నుండి వాటి నవరంధ్రముల ద్వారా జ్ఞానమనే సుడిగాలి బహిర్గతమౌతుంది. జ్ఞానమనే మొలక మనసులో రోజు, రోజుకు వృద్ధిపొందుతుంది, సారవంతమైన భూమిలో నాటిన వరి బీజములు మొక్కలై బాగా యెదిగి వరి పంట నిస్తుంది. ఆత్మ లేక స్వచ్ఛమైన పవిత్రత అద్భుతమైన కాంతితో ప్రకాశిస్తుంది, ఓ రాజా! పవిత్రమైన, ద్వైతరహితమైన బ్రహ్మలో సంకల్పములు కాని, వాసనలు కాని వుండవని తెలుసుకో."

మనువు యింకా కొనసాగించాడు, "ఆత్మకానందమనేది సహజ స్వభావము. కాని అజ్ఞానమునకు లోనై, భౌతికానందము కొరకై, వ్యర్థమైన కోరికలను పెంపొందించుకొంటారు. అందువల్ల జీవాత్మయని పేరుతో బాధలకు గురిచేస్తుంది, అవివేకము వలన కోరికలు పెంపొందుతాయి. ఎప్పుడైతే వివేచనా శక్తి ప్రభవిస్తుందో, అప్పుడు కోరికలు అదృశ్యమవుతాయి. ఎప్పుడైతే కోరికలు నశిస్తాయో, అప్పుడు జీవ స్థితి రహితమవుతుంది. అప్పుడు జీవాత్మగా కాక, పరమాత్మ అనబడుతాడు.

కనుక నీ కోరికలను ప్రాపంచిక సుఖములపై, పరుగిడనీయవద్దు. ఎలాగైతే బొక్కెనకు చేంతాడు బిగించి, నూతిలో నుండి నీరుతోడటానికి, క్రిందకు పైకి తిప్పుతామో, అలాగే ఆత్మ స్వర్గాన్నుండి నరకానికి, నరకం నుండి స్వర్గానికి కోరికలాధారంగా తిరుగుతుంటుంది. ఎవరికైతే యిది నా బాధ్యత, యిది నా స్వంతమనే అభిప్రాయము వుంటుందో, వారు 'నేను' 'నాది' 'వాడు', 'వీడు' యిదినాది, యిది వాడిది యనే తప్పుడు భేదాభిప్రాయముతో మోసగింపబడి, బొక్కెనలా యింకా, యింకాలోతుకు పోతుంది, మానవునికి స్వార్థమెక్కువయ్యే కొద్ది, నీచత్వముతో పతనమౌతారు.

-సశేషం

# గురుపూర్ణిమ

- లక్ష్మి (R.T.C)

అనుపమ యోగాభ్యాసుడు - రవిభాసుడైనటువంటి వ్యాసుడు - వేదవ్యాసుడు ఉదయించిన ఆషాఢ పూర్ణిమను గురుపూర్ణిమగా అనాది నుండి భావిస్తున్నాము. వ్యాసోచ్ఛిష్టంగా ఈ వాఙ్మయమంతా పేర్కొనబడింది. వాఙ్మయమంతా క్రోడీకరిస్తే, ఎటునుండి ఎటు కొలచినా వ్యాసుడే నిండి వుంటాడు. వ్యాసం అంటే వ్యాపించినది అని అర్థం. వ్యాసుడు అంటే వ్యాపించినవాడు అనగా విష్ణువు! నల్లగా వుంటాడు కావున కృష్ణ అని, ద్వీపంలో సత్యవతీ సమేతుడై, ఆవిడ పడవ నడుపుతుండగా ద్వీపం చేరిన పరాశరుడు ప్రసాదించినవాడు కనుక ద్వైపాయనుడు అని, నల్లటి వర్ణం కలవాడు కనుక కృష్ణ ద్వైపాయనుడు అని పేరుపొందాడు వ్యాసుడు.

వేద విభాగం చేసి, వేదమంతా అనంతంగా వున్నప్పుడు, అర్థవంతంగా, ఉపయుక్తంగా, ఋగ్, యజు, సామ, అధ్వర అనే నాలుగు భాగాలుగా విభజించి, అనేకానేక ఉపనిషత్తులను ప్రతిపాదించి, సంశయాలను నిర్మూలించి, అష్టాదశ పురాణాలు, ఉప పురాణాలను రచించి, బ్రహ్మసూత్రాల వంటి ఉద్గ్రంథాలను ప్రసాదించటమే కాక, చిన్న చిన్న అష్టకాల వరకు ఆయన సాహిత్య సేవ చేశారు. వాఙ్మయమంతా వ్యాపించారు.

దివ్యమైన యోగశక్తితో వంశం పరిక్షీణమయ్యే దశలో తల్లి అనుమతితో ధృతరాష్ట్ర, పాండురాజ, విదురులకు జన్మనిచ్చినా సంగమము లేని యోగి వ్యాసుడు. మళ్ళీ తన ప్రబోధం ఏమాత్రం వినిపించుకోకుండా, మహాభారత యుద్ధానికి మూల కారకుడైన ధృతరాష్ట్రుడు పరితపిస్తుంటే తన యోగశక్తితో యుద్ధంలో వీర మరణం పొంది, ప్రేతకర్మలు సైతం చేయబడిన అతని సంతానం అంతటినీ తిరిగి చూపించటమే కాక, ఒక రాత్రి అంతా వారందరితో గడిపే అవకాశాన్ని యావన్మందికీ కల్పించిన కరుణామయుడు.

ఇంత చరిత్ర సృష్టించినా, మదిలో తీరని ఆవేదన గూడు కట్టుకున్నప్పుడు, లోపల అంతరాత్మ ఎందుచేతనో సంతృప్తి చెందటం లేదని ఆవేదన పెల్లుబికిన దశలో, నారదమహర్షి సూచన మేరకు శ్రీమద్భాగవతాన్ని విష్ణుగుణగణాలను, అవతార వివరాలను అనేకానేక

అంశలతో వివరిస్తూ రచించి, ఆత్మానందాన్ని పొందిన వ్యాసుడు చిరంజీవి. ఆచంద్రార్కమూ ఆయన వాఙ్మయమూ, ఆయనా చిరంజీవులే!

వ్యాసుడు పూర్ణ పురుషుడు. పూర్ణత్వాన్ని పొందినవాడు అని సూచింటానికో లేదా ఆయన స్మరణమే పూర్ణత్వాన్ని ప్రసాదిస్తుంది అని సూచనకో ఆయన పూర్ణిమనాడు అవతరించి, ఆషాఢ పూర్ణిమను వ్యాస పూర్ణిమగా, గురుపూర్ణిమగా అనగా గొప్ప విశేషమైన పూర్ణిమగా చరిత్రలో నిలిచిపోయింది!

## హైదరాబాదు శాఖలో కార్యక్రమాలు

సెప్టెంబర్ 2018

02 ఆదివారం - శ్రీ కృష్ణ జన్మాష్టమి - ఉదయం 11 గం॥లకు శ్రీ సద్గురు పాద పూజ, భక్తసమారాధన.

05 బుధవారం - శ్రీ గురు దశమి, సాయంత్రం 5-30ని॥ సత్సంగం, శ్రీ సద్గురు పాదపూజ, భక్త సమారాధన.

13 గురువారం - వినాయక చవితి - సాయంత్రం 5-30గం॥లకు శ్రీ సద్గురు పాదపూజ, సత్సంగం, భక్త సమారాధన.

17 నుండి 23 వరకు వార్షిక సత్సంగ సమావేశములు.

24 సోమవారం - భాద్రపద పౌర్ణమి - సాయంత్రం 5-30ని॥ సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

అక్టోబర్ 2018

04 గురువారం - శ్రీగురుదశమి - సాయంత్రం 5-30ని॥ సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

15 సోమవారం - మూలా నక్షత్రం, సరస్వతీ పూజ, సాయంత్రం 5-30ని॥ శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

17 బుధవారం - శ్రీదుర్గాష్టమి - శ్రీజగన్మాత సామూహిక కుంకుమ పూజలు,సాయంత్రం 5గం॥30నిలకు సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన.

18 గురువారం - మహర్నవమి. సాయంత్రం 5గం॥30నిలకు సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

19 శుక్రవారం - విజయ దశమి - ఉదయం 11గం. సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

24 బుధవారం - ఆశ్వీయుజ పౌర్ణమి - శ్రీమాతాజీవారి జన్మదిన మహోత్సవం, సాయంత్రం 5గం॥30నిలకు సత్సంగం, శ్రీసద్గురు పాదపూజ, భక్తసమారాధన.

# మనస్సు - బుద్ధి

- పరాశర ప్రసాద్

మానవుని వ్యక్తిత్వము, ప్రవర్తన, భాషణ మరియు అతను నిర్వహించే క్రియలు అతని అంతఃకరణలోని ప్రధాన పాత్రలైన మనస్సు, బుద్ధిల పరస్పర సమన్వయ స్పందనపై ఆధారాపడి వుంటాయి. అదే మానవుడి జీవితంలోని ప్రశాంతతకి దోహదం చేస్తుంది. మనస్సు సంకల్పాల సంపుటి. అది మానవుడి భావనా పరంపరలకు నిలయం. ఇది సమస్త జీవరాసులకు వర్తిస్తుంది. అయితే జంతువుల యందు మనస్సులో ఉదయించిన సంకల్పము లేక భావము నేరుగా క్రియారూపము దాలుస్తుంది. ఎందుకంటే మనస్సులో జనించిన సంకల్పము లేక భావనను విచారణ చేసి, నిర్ణయించే బుద్ధి లోపించటమే.

మానవుడు ఒక్కడే వివేకవంతమైన నిర్ణయాన్ని చేయగలిగిన బుద్ధి కలిగి వుండి మనస్సులో ఏ భావన కలిగినా అది క్రియా రూపము దాల్చటానికి నిర్ణయాత్మక బుద్ధి ప్రధాన పాత్రను పోషిస్తుంది. అందువలనే మనస్సులో జనించిన సంకల్పాలన్నీ క్రియారూపమును దాల్చక సమసి పోతాయి. మానవుడి మనస్సులో క్షణికోద్రేకముతో ఉద్భవించిన భావనా పరంపరలన్నింటికీ దాస్యం చేయకుండా బుద్ధి అడ్డుపడుతుంది. అందుకే భగవంతుని సృష్టిలోని జీవరాసులన్నిటికన్నా మానవ జన్మ ఉత్కృష్టమైనది. మానవునికి భగవానుడు ప్రసాదించిన బుద్ధీంద్రియము అతని జీవిత సమస్యలను విశ్లేషించి, విచారణ చేసి, వివేకవంతమైన, నిర్ణయాత్మక దృష్టిని కలిగి వుంటుంది. అదే మానవుని సంస్కారము. దాని ద్వారా అతనిలోని అత్యున్నత వ్యక్తిత్వము మనస్సులో జనించిన నీచ భావాలకు, నీచ ప్రవృత్తికి, ఉద్రేకపూరిత మనస్తత్వానికి దాస్యం చేయకుండా కాపాడుతుంది.

అయితే భగవానుడు తనకు ప్రసాదించిన బుద్ధీంద్రియాన్ని సద్వినియోగం చేసుకోకపోతే, అటువంటి వ్యక్తి ద్విపాద పశువుగా పరిగణింపబడతాడు. అందువలన మానవుడు తన జీవితంలో ఎదుర్కొనే కష్టనష్టాలకు తానే బాధ్యత వహించవలసి వస్తుంది. మనస్సు బుద్ధి అనేవి అంతఃకరణలోని విభిన్న కరణములు. మనస్సు బుద్ధీంద్రియాన్ని అధిగమించి తనకు అనుకూలంగా మలచుకుని,

తనలో ఉద్భవించిన భావాలన్నిటినీ క్రియారూపం దాల్చే అవకాశం వుంది. మనస్సుని ఆఫీసులోని ఒక గుమాస్తాతో పోల్చవచ్చు. ఆ గుమాస్తాకు తాను చేయవలసిన పనుల గురించిన సందేశాలు అనేకం వస్తాయి. అయితే ఆ గుమాస్తా తనకు వచ్చిన సందేశాలన్నింటిని ఆ ఆఫీసులోని అధికారికి సమర్పించి, అతని నిర్ణయానికి వదిలివేయటం పరిపాలనలోని సౌలభ్యం. అలాగే మనస్సు కూడా తనలో ఉద్భవించిన సంకల్పాలు, భావనలను బుద్ధికి నివేదించి, దాని నిర్ణయానికి వదిలివేస్తే అది వివేకవంతమైన నిర్ణయమే అవుతుంది.

ఒక నదిలోని నీటి ప్రవాహం దానికి ఇరువైపులా వున్న కరకట్ట ధృడత్వంపై ఆధారపడి వుంటుంది. కరకట్ట ధృడంగా లేకపోతే నీటి ప్రవాహం కరకట్టను ఛేదించుకుని అటు ఇటు పొరలిపోతుంది. అలాగే నిర్ణయాత్మక బుద్ధి ధృడమైన స్వభావం కలిగి వుంటే మనస్సు అదుపులో వుంటుంది. అయితే బుద్ధీంద్రియము యొక్క నడవడిక సద్గురుమూర్తి ఆధీనంలో వుంటుంది.అందువలన బుద్ధి ఉత్తేజితమై సక్రమమైన మార్గంలో నడవాలంటే సద్గురుమూర్తి సమాశ్రయము ద్వారా సూక్ష్మాతి సూక్ష్మమై మనస్సుని సత్యమార్గంలో నడిపిస్తుంది. సూక్ష్మబుద్ధి మాత్రమే వివేక దృష్టిని కలిగి వుండి సత్యాసత్య వివేకముతో సరియైన నిర్ణయాన్ని తీసుకో గలుగుతుంది. సాధారణ మానవులందరిలో ఉన్న స్థూల బుద్ధి మనస్సుకు అనుకూలంగా బాహ్య ప్రపంచంలో ప్రాపంచిక వ్యవహారాలలో తలమునకలై వుంటుంది.

**అక్టోబర్ నెలలో శ్రీమాతాజీ కార్యక్రమాలు**

4-10-18 పాల్వంచలో శ్రీ షిరిడీ సాయినాధుని సన్నిధిలో సత్సంగము.

7-10-18 పావులూరు, శ్రీకాళీవనాశ్రమ శాఖలో హరేరామనామ ఏకాహంలో పాల్గొంటారు.

25-10-18 పెద నిండ్రకొలను బ్రాంచ్‌కి వెళ్ళి అక్కడ శ్రీసద్గురు పాదపూజలో పాల్గొంటారు.

28-10-18 విశాఖపట్నం భక్తులు ఆనంద్‌గారింటికి వెడతారు.

31-10-18 న ఆశ్రమానికి వస్తారు.

# శ్రీ కాళీగార్డెన్స్ ఆశ్రమంలో కార్యక్రమాలు

సెప్టెంబర్ 2018

02 ఆది - శ్రీ కృష్ణ జన్మాష్టమి - ఉదయం కలశ స్థాపన; శ్రీరాధాకృష్ణ సహస్రనామార్చన; భక్త సమారాధన; రాత్రి 7గం।లకు శ్రీ సద్గురు పాద పూజ.

03 సోమ - ఉదయం 11గం।లకు శ్రీ రాధాకృష్ణ సాముహిక పూజలు, భక్త సమారాధన.

04 మంగళ - ఉదయం 11గం.లకు శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన. రాత్రి 7 గం॥లకు ఉట్టి కొట్టుట.

05 బుధ - శ్రీ గురు దశమి, టీచర్స్ డే - సత్సంగం, శ్రీ సద్గురు పాదపూజ,

06 గురువారం నుండి 12 బుధవారం వరకు మౌనధ్యాన సప్తాహ శిబిరం.

08 శని - మాస శివరాత్రి. , పావులూరు శాఖలో ఏకాహం.

09 ఆది - అమావాస్య.

13 గురువారం - వినాయక చవితి - ఉదయం 5-30ని॥లకు శ్రీసద్గురుపాదపూజ, 11గం.లకు సాముహిక వినాయక పూజలు, భక్తసమారాధన.

24 సోమ - భాద్రపద పౌర్ణమి - శ్రీసద్గురు పాదపూజ.

అక్టోబర్ 2018

04 గురు- శ్రీ గురు దశమి, సత్సంగం,శ్రీ సద్గురు పాద పూజ.

07 ఆది - మాస శివరాత్రి, పావులూరు శాఖలో ఏకాహం.

09 మంగ - అమావాస్య.

అక్టోబర్ 10 బుధవారం నుండి అక్టోబర్ 21 ఆదివారం వరకు శ్రీ శరన్నవరాత్ర మహోత్సవములు.

10 బుధ - ఉదయం దీక్షా స్వీకారం, అఖండ జ్యోతి ప్రజ్వలనము. శ్రీరామానుజదాసుగారిచే శ్రీ దేవీ భాగవత ప్రవచన ప్రారంభం

15 సోమ - మూలా నక్షత్రం, శ్రీ సరస్వతీ పూజ.

17 బుధ - శ్రీ దుర్గాష్టమి , శ్రీ జగన్మాత సాముహిక కుంకుమ పూజలు.

18 గురు - మహర్నవమి మరియు విజయదశమి. -శ్రీ జగన్మాత సాముహిక కుంకుమ పూజలు,అన్నప్రాసనలు, అక్షరాభ్యాసాలు.

19 శుక్ర - ఏకాదశి - ఏకాహం, శ్రీ జగన్మాత సాముహిక కుంకుమ పూజలు,

20 శని - దీక్షా విరమణ, బీజ పూరిత మంత్రాక్షతలతో శ్రీ మాతాజీ వారి ఆశీర్వచనము. సా॥ 7 గం. శ్రీ జగన్మాత నగరోత్సవము (ఊరేగింపు).

21 ఆదివారం - రాత్రి 7 గం॥లకు శ్రీసద్గురుపాదపూజా మహోత్సవం.

24 బుధ - ఆశ్వీయుజ పౌర్ణమి - శ్రీమాతాజీవారి జన్మదిన మహోత్సవం, శ్రీసద్గురు మండల దీక్ష ప్రారంభము. శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన.

# పరిప్రశ్న

- పరాశర ప్రసాద్

‘బంధము అంటే ఏమిటి?’ ‘ఎవరు బంధింప బడతారు?’ అనే ప్రశ్నలను పురస్కరించుకుని శ్రీ సద్గురుమూర్తి బోధ చేస్తూ “బ్రహ్మ సాక్షాత్కారము లేక ఆత్మానుభూతిని పొందిన ఆత్మజ్ఞాన సంపన్నుడు సర్వ బంధముల నుండి విముక్తుడు. అతనికి బంధము లేదు. అసలు బంధం అంటే ఏమిటి? దేహాన్ని కానీ, ఇంద్రియాలను కానీ సంకెళ్ళతో కట్టివేయటం కాదు సుమా! బుద్ధిలో అశాంతిని కలిగించే



అవాంఛనీయమైన ఆలోచనలు, మనస్సులోని విక్షేపాల ద్వారా పెంపొందే ఇంద్రియాల విషయ లాలసత వలన జీవునికి కలిగే పరిమిత భావాలే బంధనకి సంకేతం. ఈ విషయాన్ని గుర్తించిన వారు ‘బాహ్య ప్రపంచ ప్రభావము ఎన్నడూ బంధన హేతువు కాదు’ అని తెలుసుకో గలుగుతారు. తన బలహీనత వలన బాహ్య ప్రపంచంతో కల్పించుకున్న సంబంధమే బంధం అవుతోంది. సాధకుడు ఏ క్షణంలో పరమాత్మ తత్త్వాన్ని గుర్తిస్తాడో ప్రాపంచిక విషయాదుల పైన తన ఆధిపత్యాన్ని కొనసాగించ గలుగుతాడు. ఇది మాత్రం యాదార్థం. జీవుడు ప్రాపంచికంగా మూడు అవస్థల అనుభవాలను పొందక తప్పదు కదా!

అయితే తన దేహ, మనో, బుద్ధులను అధిగమించి, జీవభావాన్ని తొలగించుకుని, వీటన్నింటికి ఆధారమైన ఆత్మవస్తువుని గుర్తించ గలగటమే బ్రహ్మానుభూతి. ‘తత్ బ్రహ్మోఽహం’ అంటే ఆ బ్రహ్మను నేనే నన్నమాట. అటువంటి కేవల భావన ద్వారా తాను ఎంత మాత్రము బ్రహ్మ అనిపించుకోలేడు. ఆ భావానుభూతిని పొందాలి. బుద్ధిలోని వక్ర ఆలోచనలు, మనస్సులోని విక్షేపాలు తొలగిన మరుక్షణం ఆ అనుభూతిని పొందుతాడు. అదే బంధవిముక్తికి సంకేతం. అది సాధ్యమా? అని మీరు ప్రశ్నించవచ్చు. అది ఎంత మాత్రమూ అసాధ్యం కాదు.

సమర్థుడైన సద్గురువును ఆశ్రయించిన సాధకుడు బోధా శ్రవణం ద్వారా తప్పక బంధవిముక్తిని సాధించ గలుగుతాడు. సాధకుడు

పరిమితులు పెట్టుకుని జీవించడానికి కారణము నేను, నాది అనే సంకుచిత భావనే. బంధానికి కారణం అవిద్య. సద్గురుమూర్తిని ఆశ్రయించి, ఆయన అనుగ్రహంతో దేహేంద్రియాదులను, మనో బుద్ధులను అధిగమించి, అభేద స్థితిని సాధించగలుగుతారు. భూతకాలంలోని భావాలు నశిస్తాయి. క్రమంగా వస్తువు యొక్క ఉనికి గోచరిస్తుంది. కానీ, నామ రూపాలు, గుణాలు రహితమవుతాయి. మానవునిలో సాధారణంగా ఆలోచనలు, పాప పుణ్యాలు, రాగ ద్వేషాలు, ఈర్ష్య అసూయల ఆధారంగా మనస్సులో ముద్రపడి వాసనగా మిగిలి పోయి పునరావృత్తికి దారి తీస్తుంది. మనోవృత్తులను, ఆలోచనలను, అధిగమించిన సాధకుడు, వాసనా రహితుడై, అక్షరము, అద్వయము అయిన పరమాత్మానుభూతిని పొందుతాడు.

## పెదనిండ్రకొలను శాఖలో కార్యక్రమాలు

సెప్టెంబర్ 2018

02 ఆది - శ్రీ కృష్ణ జన్మాష్టమి -  రాత్రి 7గం।లకు శ్రీ సద్గురు పాద పూజ; ఉట్టి కొట్టుట.

05 బుధ - శ్రీగురుదశమి, రాత్రి 7 గం॥లకు శ్రీ సద్గురు పాదపూజ.

13- గురు వినాయక చవితి - ఉదయం 11గం.లకు వినాయక పూజ; శ్రీసద్గురుపాదపూజ

24 సోమ - భాద్రపద పౌర్ణమి - రాత్రి 7గం.లకు శ్రీసద్గురు పాదపూజ.

అక్టోబర్ 2018

04 గురువారం - శ్రీగురుదశమి - రాత్రి 7గం. శ్రీసద్గురుపాదపూజ.

15 సోమవారం -మూలా నక్షత్రం, సరస్వతీ పూజ; ఉదయం 11గం.లకు కుంకుమ పూజలు.

17 బుధవారం - దుర్గాష్టమి - ఉదయం 11గం.లకు కుంకుమ పూజ.

18 గురువారం- మహర్నవమి

19 శుక్రవారం - విజయదశమి - ఉదయం 11గం.లకు సామూహిక కుంకుమ పూజలు. భక్తసమారాధన.

24 బుధవారం - ఆశ్వీయుజ పౌర్ణమి; శ్రీ మాతాజీ జన్మదిన మహోత్సవం - రాత్రి 7గం.లకు శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన.

25 గురువారం - శ్రీ మాతాజీ సత్సంగం, సద్గురుపాదపూజ.

శుభాభినందనలతో ...


# Grand

RADIATORS

**AN ISO 9001:2008 CERTIFIED COMPANY**

Manufactures of Radiators (Automobile and Industrial), Oil Coolers, Air Coolers, After Coolers, Inter Coolers, Finned Tube Coolers, Shell and Tube Heat Exchngers,Tube Bundles,Condernsers,Cooling Coils,All Pre-Heaters, Large After Coolers and Mechanically Bonded Radiators






# GRAND RADIATORS

PLOT NO 131, BLOCK – D, AUTONAGAR,
VISAKHAPATNM -530012.AP, INDIA
TELPHONE: 0891-2517706, 2564538, FAX NO. 0891-2513660, 2502640
E-mail: grandradiator@yahoo.in Website: www.grandradiators.com

# చార్‌ధామ్ యాత్ర నుండి నాలుగు పాఠాలు

- పాలూరి కాళీప్రసాద్

ఇటీవల జరిగిన చార్‌ధామ్ యాత్రలో శ్రీ మాతాజీ మరియు ఇతర భక్తులతో కలసి, పాల్గొనే మహద్భాగ్యాన్ని శ్రీగురుదేవులు నాకు కూడా అనుగ్రహించారు. ఆ యాత్రలో మేము దర్శించిన వాటి నుండి నేను నేర్చుకున్న నాలుగు పాఠాలను మీ అందరితో పంచుకోవా లనుకుంటున్నాను.

ఈ యాత్రలో మేము చూసిన వాటిలో మొదటిది మెట్టు వ్యవసాయం. హిమాలయాలన్నీ పర్వతాలు కదా. మరి ఆ పర్వతాలపై కురిసిన వర్షం అంతా క్రిందకి జారిపోతుంది. ఎందుకంటే వీలున్నంత లోతుకు ప్రవహించటం నీటి యొక్క సహజ లక్షణం. ఇక ఆ పర్వతాలపై వ్యవసాయం చేసి పంటలు పండించటం ఎలా? అందుకే అక్కడివారు ఆ పర్వతాలపై కొంత భాగం చదునుగా చేసి, గట్టు కడతారు. అందులో కొంతనీరు నిలిచి, నేలను వ్యవసాయానికి అనువుగా చేస్తుంది. ఆ గట్టు దిగువనే మరి కొంత స్థలం చదునుచేసి మరొక గట్టును కడతారు. ఇలా పర్వతం అంతా మెట్లు మెట్లుగా తయారై, దానిమీద పడిన నీరు అక్కడే నిలచి, వ్యవసాయం సాధ్యపడుతుంది.

ఈ వర్షపునీరు లాగే మన మనస్సు కూడా ఎప్పుడూ క్రిందికే పరుగులిడుతూ వుంటుంది. మనం ధ్యానంలో మన మనస్సును అత్యున్నతమైన పరమాత్మ నిర్గుణ తత్త్వంపై నిలపడానికి ప్రయత్నిస్తాము. కాని అది అక్కడి నుండి జారిపోయి ఎక్కడెక్కడికో ప్రాపంచిక విషయాలపైకి ప్రయాణిస్తూ వుంటుంది. పోతనగారు కూడా గంగమ్మను ఉదాహరణగా తీసుకుని విష్ణుదేవుని పాదాల నుండి స్వర్గానికి, అక్కడి నుండి శంభుని శిరస్సుకు, అక్కడ నుండి హిమాలయాలకు, భూమిపైకి, సముద్రంలోకి, పాతాళానికి ఇలా దిగజారిపోయిందని, భగవంతుని పాదపద్మాలను విడిచిపెట్టిన మనస్సు గతి కూడా ఇంతేనని తెలిపారు.

కానీ, శ్రీగురుదేవులు పరమానుగ్రహంతో మన మనస్సు ఇలా జారిపోకుండా ఎల్లప్పుడూ పరమాత్మ మీదనే నిలచి వుండటం కోసం ఇలాంటి యాత్రలని, దీక్షలని, హోమాలని, పూజలని, సత్సంగాలని ఇలా

అనేక గట్లు కడుతున్నారు. ఇలా మెట్టు వ్యవసాయం చేస్తూ మన హృదయ క్షేత్రాలలో ఆత్మానందమనే పంటను పండిస్తున్నారు.

ఇక మేము చూసిన రెండవ విషయం నదీ ప్రవాహం. మేము గంగోత్రి, యమునోత్రి వంటి పుణ్యనదుల జన్మ స్థలాలను సందర్శించాము. అక్కడ మేము గమనించినదేమిటంటే, నది జన్మస్థలానికి దగ్గరలో నది నిండా ప్రవాహ వేగానికి కొట్టుకు వచ్చిన పెద్దపెద్ద రాళ్ళు వుంటాయి. ఇక్కడ నది చాలా హోరుతో ఉరకలెత్తుతూ ప్రవహిస్తూ వుంటుంది. నది ముందుకు సాగిన కొద్దీ ఈ రాళ్ళు ఒకదానితో ఒకటి ఢీకొని ముందు చిన్నచిన్న రాళ్ళుగా, ఆ తరువాత ఇసుకగా, ధూళిగా మారిపోతాయి. అప్పటికి నది కూడా చాలా ప్రశాంతంగా మారిపోయి, ఆ ఇసుకను, ధూళిని కూడా అక్కడే వదలివేసి సముద్రంలో కలసిపోతుంది. సముద్రం నుండి ఆవిరైన నీరే వర్షంగా పడి నదిగా మారుతుంది కదా.

మనం కూడా అలాగే మనం ఎక్కడి నుంచి వచ్చామో, ఆ భగవంతుని చేరడానికి ఆధ్యాత్మిక సాధన మొదలు పెడతాము. మొదట్లో నదిలోని పెద్దపెద్ద రాళ్ళ లాగానే మన మనస్సులో కూడా మంచి-చెడు గుణాలు వుంటాయి. వాటి మధ్య నిత్య సంఘర్షణ మహాభారత యుద్ధంలాగా నడుస్తూ వుంటుంది. మనస్సు ఎంతో ఉద్వేగంతో వుంటుంది. అయితే సాధన ముందుకు సాగినకొద్దీ, ఈ గుణాలు చిన్నచిన్న ఇసుక రేణువుల్లాగా, ధూళికణాల పరిమాణానికి కుంచించుకు పోతుంటాయి. అప్పుడు మనస్సు కూడా స్థితప్రజ్ఞతను సాధించి, ప్రశాంతంగా మారుతుంది. చివరకు మనం వీటన్నిటినీ వదిలివేసి మన మూలస్థానానికి చేరుకుంటాము.

ఈ యాత్రలో మేము గమనించిన మూడవ అంశం ఘాట్ రోడ్డు. మైదాన ప్రాంతాలలోని రోడ్లు ఎప్పుడూ ముందుకే సాగిపోతుంటాయి. ఈ దారివెంట ప్రయాణంలో మనకు ఒకసారి కనబడిన మనుష్యులు కాని, ప్రదేశాలు కాని మళ్ళీ కనబడవు. కానీ పర్వతాల పైకి వెళ్ళే రహదారులు మెలికలు తిరుగుతూ వెళతాయి. ఒక్కొక్క మెలిక తిరిగినప్పుడల్లా మనకు క్రింద అవే ప్రదేశాలు, విశేషాలు మళ్ళీ మళ్ళీ కనబడుతూ వుంటాయి. మన ప్రయాణం సాగటం లేదేమోనని

మనకు సందేహం కలిగినా, ప్రతి మలుపుకూ మనం ఇంకా ఇంకా పైకి వెడుతూనే వుంటాము.

ప్రాపంచిక విద్య కూడా మైదానంలో రహదారివంటిదే. బడిలో ఒకసారి చెప్పిన అంశాన్ని ఏదీ మళ్ళీ తిరిగి చెప్పరు. అలా చెబితే వారి విద్యావిధానం సరిగా లేనట్లే. దీనిని పునరుక్తి దోషం అని కూడా అంటారు పెద్దలు. కానీ ఆధ్యాత్మిక విద్యలో మనం విన్న విషయాన్నే మళ్ళీ మళ్ళీ వింటూ వుంటాము. చేసిన పూజనే, యాత్రనే, దీక్షనే మళ్ళీ మళ్ళీ చేస్తూంటాము. ఒకొక్కసారి 'ఆ! ఎన్నిసార్లు విన్నా ఉపయోగం కలగటం లేదు' అని కూడా మనకు అనిపిస్తూ వుంటుంది. కానీ మనం గమనించని విషయం ఏమిటంటే ప్రతిసారి మనం ఆధ్యాత్మికంగా మరింత ఉన్నత స్థితికి ఎదుగుతున్నామని.

ఇక చివరిగా మేము గమనించిన అంశం కొండలలోని రకాలు. ముఖ్యంగా రెండు రకాలు మేము చూశాము. అవి మెత్తటి మట్టితో, చిన్న చిన్న రాళ్ళతో తయారైన కొండలు. ఇంకా గట్టి రాతి కొండలు. మెత్తటి కొండలపై మట్టి వదులుగా వుంటుంది. అలాగే అనేక పెద్ద పెద్ద చెట్లు పెరుగుతాయి. ఈ కొండలపై మార్గాన్ని నిర్మించడం చాలా తేలిక. కానీ ఆ మార్గం ఎప్పుడూ ప్రమాదాలతో నిండి వుంటుంది. ఏ క్షణంలోనైనా చెట్టు విరిగి పడవచ్చు. లేదా మట్టిపెళ్ళలు విరిగిపడి దారిని మూసివేయవచ్చు.

ఇక రాతి కొండలపై మార్గాన్ని నిర్మించడం ఎంతో కఠినమైన శ్రమతో కూడుకున్న విషయం. అయితే ఒకసారి మార్గాన్ని నిర్మించిన తరువాత దానిపై ప్రయాణం సురక్షితం. పైన చెప్పుకొన్న ఏ అవాంతరాలూ దాని మీద ఉండవు. శ్రీ బాబూజీ మహరాజ్‌వంటి సమర్థ సద్గురువులు చిన్నతనంలోనే అతి కఠోర శ్రమకోర్చి మనకు రాతి కొండలపైన మార్గం వంటి సురక్షితమైన మార్గాన్ని సిద్ధంచేసి పెట్టారు. ఆ మార్గాన్ని వదలి ఎవరో సులభంగా నాలుగు పుస్తకాలు చదివి ప్రవచించే మట్టి కొండల మార్గాన్ని ఎంచుకుంటే అడుగడుగునా ప్రమాదాలే మనలను పలుకరిస్తాయి.

(గత సంచిక తరువాయి)

# కైవల్యోపనిషత్

- రేఖ

ఇక రెండవ శాంతి మంత్రం ..................

**భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః।**
**భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః।**
**స్థిరైరంగైస్తుష్టువాగ్ంసస్తనూభిః వ్యశేమ దేవహితం యదాయుః।**
**స్వస్తిన ఇంద్రోవృద్ధశ్రవాః స్వస్తినఃపూషా విశ్వవేదాః।**
**స్వస్తిన స్తార్క్ష్యో అరిష్టనేమిః।స్వస్తినో బృహస్పతిర్దధాతు।**
**ఓం శాంతిః శాంతిః శాంతిః॥**

పంచభూతాలతో కలసి ఒక రూపధారణ చేసిన అంటే ఒక దివ్యశక్తిని అంటే గురుదేవుణ్ణి, ఇతర దేవతలను ప్రార్థిస్తున్నాము. మేము సదా మంగళ కరమైన వాక్కులనే మా శ్రవణేంద్రియాలతో వినెదముగాక. కనులు కలిగినందుకు పవిత్రమైన, మంగళకరమైన విషయములనే చూచెదము గాక. ఆధ్యాత్మిక విద్య, బ్రహ్మ విద్యను అభ్యసించేటప్పుడు, అలౌకికమైన అనుభూతిని మేము పొందెదము గాక అని దేవతలను ప్రార్థిస్తున్నాము.

స్థిరమైన, దృఢమైన అంగములతో ఆరోగ్యంగా వుండి వాక్కుతో మంచి పదములతో మిమ్ములను స్తుతించెదముగాక. అధిక కీర్తిగలిగిన ఇంద్రుడు మాకు శుభము కలిగించుగాక. సర్వమూ ఎరిగిన సూర్యుడు మాకు శుభము చేకూర్చుగాక. మిక్కిలి వేగము గల గరుడుడు మాకు మంగళమును పొందించుగాక. బృహస్పతి మాకు శుభమును చేకూర్చుగాక అని ఇంద్రుడిని, సూర్యుడిని, గరుడుని, బృహస్పతిని ఈ అభ్యాసము సమయంలో సహకరించి అనుగ్రహించు గాక, మంచిని చేయుగాక అని ప్రార్థిస్తున్నారు.

ఆధిదైవిక, ఆధిభౌతిక, ఆధ్యాత్మిక తాపములు శాంతించుగాక అని మూడుసార్లు శాంతి మంత్రం చెప్పడం జరిగింది.

ఉపనిషత్తును గురించి గ్రంథాలలో చదివి తెలుసుకుంటే చాలదు. ఉపనిషత్తును నేర్చుకోవాలంటే ఒక సత్య గురువును సమీపించి, ఆయనను సేవించి, పూజించి, ఆయన అనుగ్రహాన్ని పొంది, వినయంతో

దరిచేరి, సరియైన సమయంలో తెలుసుకోవాలనే కాంక్షతో, మన సందేహాలను, భయాలను వెలిబుచ్చి, ఆయన నుండి ఈ అనంత జ్ఞానాన్ని పొందాలి. పుస్తకాలు చదివి నేర్చుకుందామనుకుంటే కేవలం పదాలు యొక్క అర్థాలు తెలుస్తాయేగాని, అనుభూతి కలుగదు. అసలైన భావం మనకు అవగతం కాదు.

-సశేషం

## సమర్థ సద్గురు తెలుగు మ్యాగజైన్ పాఠకులకు చేయు సవినయ విన్నపము

మీరు తొలిసారిగా కట్టిన జీవిత చందా గడువు ముగిసి చాలా కాలమైనది. 2017 సంవత్సరంలో మేము చేసిన విన్నపానికి స్పందించి రెండు వేల మంది లైఫ్ మెంబర్స్‌లో, సుమారు 300 మంది పోషకులు/ రాజ పోషకులు/ మహారాజ పోషకులుగా మారారు. ఇంకా చాలామంది స్పందించ వలసినవారు ఉన్నారు.

వారందరికీ మేము చేసే విన్నపమేమనగా - మీ లైఫ్ మెంబర్‌షిప్ గడువు ముగిసినది కాబట్టి, ఈ క్రింద సూచించిన విధంగా చందా కట్టి పోషకులు/రాజ పోషకులు/మహారాజ పోషకులుగా నమోదు చేసికొనగలరని ఆశిస్తున్నాము.

ఆధ్యాత్మిక మాస పత్రికాభివృద్ధి కోరే దాతలను రూ.11,116/-కట్టి మహారాజపోషకులుగా, రూ. 5,116/- కట్టి రాజపోషకులుగా చేరమని వేడుకుంటున్నాము.

1. లైఫ్ మెంబర్స్‌గా 20 సంవత్సరాల పైగా ఉన్న వారు తిరిగి రూ.1,116/- కట్టి పోషకులుగా మారిన వారికి మరల 20 సంవత్సరాలు ఈ మాస పత్రిక పంపుతాము. కాబట్టి వారిని వెంటనే ఈ మొత్తం కట్టమని ప్రార్థిస్తున్నాము.
2. యాన్యువల్ మెంబర్స్‌ని కూడా రూ.1,116/-కట్టి పోషకులుగా మారమని కోరుతున్నాము.

మీ బంధు మిత్రులను, తోటి సహాధ్యాయులను సభ్యులుగా చేర్చమని కోరుతున్నాము.

ఈ చందా రుసుము **YSCKPM CHARITABLE TRUST - SAMARDHA SADGURU MAGAZINE A/C** పేరుమీద **MO/DD/Cheque** గాని తీసి పంపించ ప్రార్థన.

సమర్థ సద్గురు యాజమాన్యం

శుభాభినందనలతో ...



VennTech
Manufacturer of
Ventilation System /
Air Handling Equipments
for Marine applications
PRODUCTS :
Blowers
ATU'S
Coolers
Moisture Separaters
Heat Exchangers
PLOT NO: 1-125/17/A, MIE, HAFEEZPET, MIYAPUR, HYDERABAD – 500 049.
MOBILE: 9000410044, TEL : 040 – 64100589, FAX:040-23116650
E-MAIL: VENNTEC@GMAIL.COM

# సమర్థ సద్గురు నాధుని దివ్య చరిత్ర

## బళ్ళారి శాస్త్రిగారితో శ్రీబాబు

- విజయేశ్వరానంద ప్రసాద్

అప్పుడు శాస్త్రిగారు సికిందరాబాదులో యిండియన్ బ్యాంకు మేనేజరుగా ఉన్నారు. అక్కడే ముగ్గురు బ్రాహ్మణులతో నలభై రోజులు శ్రీబాబు చెప్పినట్లు చేయించారు. అది పూర్తి అయిన కొద్ది రోజులలోనే శాస్త్రిగారికి చాలా తీవ్రంగా జబ్బు చేసి తగ్గింది. శాస్త్రిగారి మూడవ కుమార్తె అనంత నాగలక్ష్మికి టైఫాయిడ్ జ్వరం వచ్చి, మూడు సార్లు తిరగబెట్టి తగ్గింది. శాస్త్రిగారి తమ్ముడు పాండురంగ శాస్త్రి తరచు మూర్ఛలతో బాధ పడేవాడు. అతను మేడ మెట్లు దిగుతూ, మూర్ఛ వచ్చి మెట్లమీద దొర్లుకుంటూ పడిపోయాడు. తల పగిలిపోయింది. అతను మృత్యు ముఖం నుండి బయట పడ్డాడు. త్రికాలజ్ఞులైన శ్రీబాబు ఎందుకని అంత అత్యవసరంగా తమ చేత ఆ పూజలూ, జపాలూ చేయించారో శాస్త్రిగారికి అప్పుడర్థమైంది.



శాస్త్రిగారు తమ పెద్ద కుమార్తె సుందరి వివాహ విషయమును గురించి శ్రీబాబుతో సంప్రదించ వలెనని, వారు భీమవరం తాతయ్యగారింట్లో ఉన్నారని తెలిసి అక్కడికి వెళ్ళారు. శ్రీబాబు, వడాలిలో పరశురామయ్యగారి ముగ్గురు బావమరదులతో (శ్రీబాబు వాళ్ళను 'మా మేనమామలు' అనేవారు) రెండవ వారైన లక్ష్మీ నరసింహం గారి రెండవ కుమారుడు రామమూర్తికి యిచ్చి వివాహం చేస్తే బాగుంటుందని అన్నారు. శాస్త్రిగారు "నేను వారితో ఒకప్పుడు యీ విషయం ప్రస్తావిస్తే వారు సరిగా జవాబు చెప్పలేదు. అందువలన ఆ సంబంధం నాకిష్టం లేదు" అన్నారు. శ్రీబాబు "మీకెందుకు అన్నగారూ! మీరు నా వెంట రండి. అన్నీ నేను చూసుకుంటాను" అని శాస్త్రిగారిని వెంట బెట్టుకొని, రాత్రి వేళ వర్షంలో వడాలి నుండి, లక్ష్మీ నరసింహంగారు పని చేస్తున్న ఊరికి, పొలాలకు అడ్డం పడి బురదలో

నడుస్తూ వెళ్ళి, ఆయనను నిద్రలేపి, తాము స్వయంగా మాట్లాడి సంబంధం కుదిర్చి, బళ్ళారి వచ్చి ఆ వివాహం జరిపించారు. సుందరికి స్ఫోటకం మచ్చలున్నాయని మొదట సందేహించాడు రామ్మూర్తి. కాని శ్రీబాబు 'ఒరేయ్! రామ్మూర్తీ! నువ్వు నా మాట విని ఆ అమ్మాయిని చేసుకుంటే, నీవు ఊహించలేనంత మేలు నీకు జరుగుతుంది. మీ దాంపత్య జీవితం సార్థకమయ్యేటట్లు నేను చూసుకుంటాను" అని అభయమిచ్చారు.

ఇక బంధువులెవరి మాటలను లెక్క పెట్టక, గురు వాక్యమును శిరోధార్యంగా భావించి రామమూర్తి ఆ అమ్మాయినే పెళ్ళి చేసుకున్నాడు. అతని దృఢ విశ్వాసానికి ఫలితంగా శ్రీబాబు ఆ దంపతులను ఎన్నో ఆపదల నుండి కాపాడారు. రామమూర్తికి తీవ్ర మానసిక అనారోగ్యం కలిగితే , తమ వద్ద భీమవరంలో ఉంచుకొని స్వస్థత కలిగించారు. సత్సంతానమును ప్రసాదించారు. అతని ఉద్యోగ విరమణ అనంతరము ఆ దంపతులకు ఆశ్రమ నివాస భాగ్యం కలిగించారు. శ్రీబాబు అనుగ్రహం వలన రామమూర్తి అనన్యమైన శ్రీ గురు స్మరణతో తన ఆశ్రమ జీవితమును సార్థకం చేసుకున్నాడు. 1998లో శ్రీ దేవీశరన్నవరాత్రి మహోత్సవాలలో పంచమి నాడు జగన్మాత పూజా తీర్థ ప్రసాదములను తీసుకొని, ఆ రాత్రి గురు స్మరణలో అనాయాసంగా శ్రీ గురు చరణ సన్నిధికి చేరిపోయాడు.

ఏ కన్యకైనా వివాహ సంబంధం కుదరటం కష్టమైనప్పుడు, ఆ కన్యతో పద్ధెనిమిది శుక్రవారములు, ప్రతి శుక్రవారమూ ఒక్కొక్క రకమైన పూలతో శ్రీలలితా సహస్రనామ పూజ చేయించే వారు శ్రీబాబు. ఆ పూజలు పూర్తి అయ్యేసరికి తప్పక సంబంధం కుదరటం, ఆ కన్యకు వివాహం జరగటం, ఆ నాటి నుండి యీ నాడు కూడ అందరి అనుభవంలోనూ ఋజువవుతున్నది.

-సశేషం

(గత సంచిక తరువాయి) విష్ణు  కథలు - రమణ ప్రసాద్

# శ్రీరామకృష్ణ పరమహంస

శ్రీరామకృష్ణుడు తన జీవితశేషాన్ని ఈ భక్త బృందానికి బోధించటానికై, వారి జీవన విధానాన్ని మహోన్నత ఆదర్శ దీపితమొనర్చుటకై వినియోగింపసాగాడు. శిష్యులకు అతడు ఆత్మ బంధువు, ప్రాణమిత్రుడు. తాను గురువని కలలోకూడా తలచి ఎరుగడు. జగజ్జనని చేతిలో తాను కేవలం ఒక ఉపకరణం అని అతడు భావించాడు. సంపూర్ణ ఆత్మార్పణ వలన ఆచార్యశక్తి అతడిలో ప్రకాశించసాగింది. అతడి సాన్నిధ్యాన్ని పొందిన సమస్తమూ పవిత్రమై, మహనీయమై విలసిల్లింది.



కఠిన పరీక్షలకు లోనుచేసి అందులో వుత్తీర్ణులైనవారిని తన శిష్యులుగా స్వీకరించేవాడు. తన శిష్యులు లోకాదర్శపురుషులై విలసిల్లాలన్నదే అతని ప్రధమాశయం. వారి జీవిత చర్యలను అతి జాగరూకతతో పరిశీలించేవాడు.

ఆకాశం కంటే ఉన్నతము, సముద్రం కంటే అగాధము అయిన ప్రేమతో శిష్యులను స్వవశం చేసుకొన్నాడు. "తన అఖండ ప్రేమతో తనను అతని దాసుడిగా చేసివేశాడు" అని వివేకానందస్వామి అన్నాడు. తన తల్లి దండ్రులైనా అతని మాదిరి ప్రేమించి ఉండరని ఆయన శిష్యులు చెప్తారు. తన మాటలతో, స్పర్శతో, కటాక్షంతో బోధ చేసేవాడు. ఆత్మ సాక్షాత్కారమే మానవుడి పరమావధి అని, జ్ఞానోదయం కాగానే సంశయాంధకారం పటాపంచలవుతుందని బోధించేవాడు.

అతని ప్రతిభాశయం అపూర్వం. ఆత్మ వికాసం ఏ దశలో ఉన్న వారినైనా అవలీలగా ఆకర్షించగలిగేవాడు. సాధకులకు విస్పష్టంగా బోధించేవాడు. శశిధర తర్క చూడామణి, ఈశ్వరచంద్ర విద్యాసాగర్ వంటి పండితులను ముగ్ధులను చేస్తూ, మరోవైపు సంసార తాపత్రయాలతో వచ్చిన పల్లెటూరు స్త్రీలకు, సందేహాలు తీర్చుకోవటానికి వచ్చిన వారికి మనశ్శాంతి కలిగేటట్లు సంభాషించేవాడు. ఇతర మతస్థుల పట్ల, ఆధునిక సంస్కర్తల పట్ల అపరిమిత ప్రేమానుభూతులను చూపేవాడు. నరేంద్రనాధ్, నాగమహాశయుడు, మహేంద్రలాల్ సర్కార్, గిరీశ్చంద్రఘోష్ వంటి విలక్షణభావంతో ఉన్నవారిని సోదరభావంతో మెలిగేటట్లు చేసేవాడు.

ఔదార్యం అతడి జీవిత సౌరభమైతే, సరళతే దానిలోని చక్కదనం, పసిబాలుని నమ్మికను బోలిన నమ్మిక కలిగి సత్యాన్ని, బ్రహ్మచర్యాన్ని పాటించటమే భగవత్సాక్షాత్కారానికి మార్గమని, వినీల హృదయంలోనే భగవంతుడు గోచరిస్తాడని శిష్యులకు వెల్లడించేవాడు. ఏ మతంలోని వారైనా,మనస్ఫూర్తిగా ప్రార్థన, జప ధ్యానాల చేత భగవంతుడిని చేరుకోగలరని చెప్పేవాడు.

శ్రీరామకృష్ణుల బోధన నవరస భరితం. నవ్వుతూ, పరిహసిస్తూనే అతి గంభీర విషయాలను అతి విచిత్రంగా బోధించేవాడు. అతడి సరస సంభాషణలు కడుపుబ్బ నవ్వించేవి. భక్తిపారవశ్యంలో అతడు ఒక కీర్తన పాడి జగజ్జనని నామం ఉచ్చరిస్తూ నృత్యం చేసేవాడు. భగవంతుడి సగుణ, నిర్గుణ స్వరూపంలాంటి వేదాంత రహస్యాల గురించి సరళరీతిలో అత్యద్భుతంగా బోధించేవాడు. అమాయకుడైన యోగీంద్రునికి ఎలా బేరమాడాలో నేర్పించాడు. నిరంజనుడి దుడుకు తనాన్ని నిరసించి నిరోధించాడు. ఏకైక పుత్రుడిని కోల్పోయి దుఃఖిస్తున్న మణి మల్లిక్‌ను ఓదార్చాడు.

భక్తి కానివ్వండి, వేదాంతం కానివ్వండి, లోక వర్తనం కానివ్వండి – దేని గురించి బోధించినా అతడి బోధలు హాస్యరసంతో, మనోహర దృష్టాంతాలతో, కమనీయమైన కథా రత్నాలతో, వంగీయ గ్రామ శైలిలో ఉండేవి. సంభాషణల మధ్య భక్తి పరవశుడై మహోత్తమ సమాధి స్థితులను పొందటం చూసి జనం అబ్బురపడేవారు.

-సశేషం

1. పిరికితనం మనిషిని నిర్వీర్యుణ్ణి చేస్తుంది. ఆత్మవిశ్వాసం విజయపథం వైపు నడిపిస్తుంది.
2. ఆరోగ్యం లేని మనిషి జీవితంలో దేన్నీ సాధించలేడు.
3. ఒక్క క్షణం సహనం కొండంత ప్రమాదాన్ని దూరం చేస్తే, ఒక్క క్షణం అసహనం జీవితాన్నే నాశనం చేస్తుంది.
4. నిరంతరం వెలిగే సూర్యుణ్ణి చూసి చీకటి భయపడుతుంది. అలాగే నిరంతరం శ్రమించేవాడిని చూసి ఓటమి భయపడుతుంది.

- బి. భారతి దేవి

Printed, and Published by C.V. Ramana Babu, on behalf of YOGINI SRI CHANDRA KALI PRASADA MATHAJI CHARITABLE TRUST and Printed at Samardha Sadguru Publications, D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh, and published at D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh. Editor - DUGGIRALA JAGANMOHANA BALA KRISHNA LAL